
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY






కృత్రిమ మేథ నిపుణులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, డీజీపీ

హైటెక్ అంటే..



హేళన చేశారు



నేడు ప్రపంచ వ్యాప్తంగా 30 శాతం మంది తెలుగువారు సాంకేతిక నిపుణులుగా పని చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఆదాయం అర్జించే సాంకేతిక నిపుణులుగా తెలుగువారు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు..' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.



ఆర్‌వీఆర్ జేసీ కాలేజీలో ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, తదితరులు



సీఎం చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్త

- ఐటీ నిపుణుల్లో నేడు 30 శాతం తెలుగువారే
- యువత కోసం రాష్ట్రంలో స్కిల్ సెంటర్స్ ఏర్పాటు
- ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్తే లక్ష్యం
- ఏఐ ఫర్ ఏపీ పోలీసు హ్యాకథాన్‌లో సీఎం చంద్రబాబు

గుంటూరు(విద్య), జూన్ 27 (ఆంధ్రజ్యోతి): 'మూడు దశాబ్దాల క్రితమే ఐటీ గురించి ఆలోచించాను.. యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా హైటెక్ సిటీ నిర్మిస్తే.. ఆనాడు ఎంతోమంది హేళన చేశారు. అలాంటిది నేడు ప్రపంచ వ్యాప్తంగా 30 శాతం మంది తెలుగువారు సాంకేతిక నిపుణులుగా పని చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఆదాయం అర్జించే సాంకేతిక నిపుణులుగా తెలుగువారు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు..' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పోలీసు హ్యాకథాన్-2025ను మూడు రోజుల కార్యక్రమం శుక్రవారం గుంటూరు సమీపం చౌడవరంలోని ఆర్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి పోలీసు అధికారులు, ఐటీ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే క్వాంటం కంప్యూటింగ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉద్యోగాలు పోతాయనేది వాస్తవం కాదని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఎక్కడి నుంచైనా పని చేసే సౌలభ్యం ప్రస్తుతం యువతకు ఉందన్నారు. దీనిని సమర్థవంతంగా ఉప యోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని చంద్రబాబు చెప్పారు. ర్యాపిడో ద్వారా గుంటూరు జిల్లాకు చెందిన యువ పారిశ్రామికవేత్త రవాణా రంగంలో సృష్టిస్తున్న సంచలనం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ

(మిగతా 8వ పేజీలో)

అక్టోబర్‌కి చెత్త కనిపించ కూడదు



జిందాల్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- డంపింగ్ యార్డులను సుందరీకరించాలి
- గత పాలకులు చెత్త పన్ను వేస్తే.. మేము సంపద సృష్టిస్తున్నాం
- జిందాల్ పవర్ ప్లాంట్ సందర్శనలో సీఎం చంద్రబాబు

8



గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు

ప్రత్యేక గ్రీవెన్స్‌లో కలెక్టర్ జె.వెంకటమురళి



ఎస్టీ, దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నాల్గో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఎస్టీలు, దివ్యాంగుల నుంచి కలెక్టర్ వినతిపత్రాలు స్వీకరించారు. ఆయా సమస్యలపై తక్షణమే న్యాయం చేస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. దివ్యాంగులు, ఎస్టీలు నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణం స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, ఉపకలెక్టర్ లవన్న, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎంపికైన వారికి నియామక పత్రాలు

మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత విభాగాల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయా ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ వెంకటమురళి నియామక పత్రాలను అందజేశారు. ఐసీపీఎస్‌లో అవుట్ రీచ్ వర్కర్‌గా సయ్యద్ అబ్దుల్ కరీం, ఎస్ఏఏలో ఆయాలుగా ఎం మేర్సీ, ఎం.శివకుమారి, సఖీ ఓఎస్‌సీలో పారా మెడికల్ పర్సన్‌గా పి.దీప్తి, కేస్ వర్కర్‌గా జె.జ్యోత్స్న, మల్టీపర్పస్ స్టాఫ్‌గా జి.ఉమామహేశ్వరిలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

సీజ్‌తోనే.. సరి

- గ్రానైట్ అక్రమ రావాణాపై చర్యలు శూన్యం
- 17 లారీలు పట్టుకున్నా జరిమానా విధించని వైనం
- వాణిజ్య పన్నుల శాఖాధికారులపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రాజకీయ అండతో గ్రానైట్ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అక్రమార్కుల మధ్య తలెత్తిన వివాదాలతో లారీ నెంబర్ల సహా వాణిజ్యపన్నుల శాఖకు సమాచారం అందుతుండగా అధికారులు దాడులు చేస్తున్నారు. ఈ విధంగా ఇటీవల పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో 17 గ్రానైట్ లారీలను సీజ్ చేశారు. అయితే అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారన్న విమర్శలున్నాయి. లారీలు సీజ్ చేసి మూడు రోజులు గడిచినా సంబంధితులకు నోటీసులు జారీ చేసి మిన్నకున్నారే కానీ వారిపై జరిమానాలు విధించలేదు. ఒక్కొక్క లారీలో సుమారు 3.50 లక్షల గ్రానైట్ ఉందని అధికారులు నిర్ధారించారు. 18 శాతం పన్ను చెల్లించి వే బిల్లు ద్వారా గ్రానైట్ రవాణా చేయాల్సి ఉండగా బోగస్ బిల్లులు సృష్టించి రవాణా చేస్తున్న అంశం అధికారుల తనిఖీల్లో తేలింది. సీజ్ చేసిన లారీల్లో ఉన్న గ్రానైట్‌కు రూ.9,18,000 పన్ను చెలించాలి. అయితే అధికారం అండతో దర్జాగా జిల్లా సరిహద్దులు దాటించేందుకు అక్రమార్కులు ప్రయత్నించారని అర్థమవుతోంది. జరిమానా లేకుండా 18 శాతం పన్ను చెల్లిస్తామని అధికార పార్టీ నేతలతో అధికారులపై అక్రమార్కులు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తుందా అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వాణిజ్య పన్నుల శాఖ మిన్నకుంటుందో చూడాలి.

ఉపాధికి ఊరట



గురువారం.. గురువారం బిల్లుల చెల్లిస్తామన్నారు. తొలుత రెండు గురువారాలు బిల్లులు చెల్లించ డంతో ఎగబడి మరీ కాంట్రాక్టర్లు 'ఉపాధి' పనులు చేశారు. అప్పటి నుంచి 34 గురువారాలు గడి చినా బిల్లుల చెల్లించకపోవడంతో పనులు చేసిన వారు, పాడి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అయితే ప్రభుత్వం చేసిన తాజా ప్రకటనతో.. బకాయిదారుల్లో కొందరికి ఊరట లభించనుంది. మొత్తం బకాయిల్లో 30 నుంచి 35 శాతం బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు డ్వామా బకాయిల బిల్లులను సిద్ధం చేసింది. రానున్న పది రోజుల్లో బకాయిల సొమ్ము పనులు చేసిన వారికి అందే అవకాశం ఉంది.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల బిల్లులకు మోక్షం

- 30 శాతం బకాయిలు చెల్లింపునకు ఏర్పాట్లు
- 2014-18 లోపు బకాయిలు కూడా..
- బిల్లులు అప్‌లోడ్ చేసిన డ్వామా

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.154.46 కోట్ల బిల్లులు చెల్లించాలి. తొలి విడతలో రూ.46.40 కోట్లు చెల్లించనున్నారు. 2014 నుంచి 2018 వరకు ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు కూడా 30 నుంచి 40 శాతం చెల్లించనున్నారు.

జిల్లా వారీగా చెల్లింపు ఇలా..

ఉపాధి పథకం కింద సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, నీటి తొట్లు వంటి పనులను పల్లెల్లో పెద్ద ఎత్తున చేశారు. ఈ పనులు పూర్తి చేసి 9 నెలలు గడిచిపోయింది. పల్నాడు జిల్లాలో రూ.80.49 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉండగా రూ.24.24 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.58.18 కోట్లకు రూ.17.43 కోట్లు, గుంటూరు జిల్లాలో

(మిగతా 8వ పేజీలో)



గోకులం షెడ్

బదిలీలు.. ప్రహసనం





- సచివాలయ సిబ్బందిలో అయోమయం
- మార్గదర్శకాలపై స్పష్టత కరువుతో గందరగోళం
- హేతుబద్ధీకరణతో పాటు బదిలీలతో గజి బిజీ
- మిగులు సిబ్బందిపై ఎటూ తేల్చని ప్రభుత్వం
- త్రిశంకు స్వర్గంలో మహిళా పోలీసుల పరిస్థితి

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గ్రామ, వార్డుల సచివాలయాల్లో సిబ్బంది బదిలీల ప్రక్రియ ఓ ప్రహ సనంగా మారింది. గత ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఈ సచివాలయ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తామని తొలుత కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రక్రియ సాగుతుండగా బదిలీలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో గందరగోళం.. అయోమ యం.. గజిబిజీలా మారింది. ఉద్యోగుల హేతుబద్ధీకరణ చేసి సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఈ ప్రభుత్వం తలచి గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ జరుగుతుండగానే సచివాలయ ఉద్యోగుల బదిలీలకు అనుమతి ఇవ్వడంతో పాటు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. దీంతో బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందిలో దాదాపు 35 శాతం మంది బదిలీలకు అర్హులుగా తేలారు. బదిలీ దరఖాస్తుల స్వీకరణను ఈ నెల 24, కౌన్సెలింగ్ 29 వరకు చేపట్టి మొత్తం ప్రక్రియను జూలై 10లోగా ముగించేలా ప్రభుత్వం షెడ్యూల్ జారీ చేసింది. ఈ ప్రక్రియపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బదిలీల్లో ఉన్న చిక్కులపై దృష్టి పెట్టకుండానే పాలకులు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే, ఇవేవీ తమకు పట్టవన్నట్లు తాము చెప్పిన వారికి చెప్పిన చోట పోస్టింగ్ ఇవ్వాలనే నేతల సిఫార్సులతో అధికారులు అయోమయానికి గురవుతున్నారు.

మిగులు సిబ్బంది సంగతేంటి?

తాజాగా ప్రభుత్వం చేపట్టిన సచివాలయ సిబ్బంది రేషనలైజేషన్‌లో భాగంగా బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో (మిగతా 8వ పేజీలో)

ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రిజర్వేషన్ కోటా సవరణ

- ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్న మరిన్ని బెర్తులు

తప్పు చేసిన వారిని వదిలిపెట్టం

- డీసీసీబీ చైర్మన్ మక్కెన

ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది

సర్వశిక్ష అభియాన్ డిప్యూటీ డైరెక్టర్ గీత

6

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

పొన్నూరుటౌన్, జూన్ 27: మూడు పంచాయతీల ప్రజా సంపద గోల్‌మాల్ అంటూ ఏప్రిల్ 28న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందనగా పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావును డీపీవో నాగసాయికుమార్ సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని ములుకుదురు, మాచవరం, చింతలపూడి, రూ. 10 లక్షలకు పైగా నిధులు గోల్‌మాల్ అయ్యాయని మూడు గ్రామ పంచాయతీల్లో అధికారులు సమగ్ర విచారణ జరిపారు. ములుకుదురులో రూ.76,963, చింతలపూడిలో రూ.3,66,909, మాచవరంలో రూ.5,97,509 మొత్తంగా రూ రూ.10,41,381 పన్నుల సొమ్ము పంచాయతీలకి జమ కాలేదని అధికారులు విచారణలో వెలుగు చూసింది. దీనిపై నివేదిక రూపొందించిన అధికారులు జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఓ నాగసాయి కుమార్ కార్యదర్శి వెంకటేశ్వరరావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

వినుకొండటౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మసీదు మాన్యం చివరి బజారులో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న పులి నాగేంద్రం, శీలం నాగరాజును శుక్రవారం మధ్యాహ్నం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ షామీర్ బాషా వెల్లడించారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. వినుకొండ సీఐ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు చెప్పారు.

డాబా మీద నుంచి పడి వ్యక్తి మృతి

ఈపూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): డాబా మీద నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బైల అడుగు రాములు (68) డాబా మీదకి వెళ్లి ప్రమాదవశాత్తూ జారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. రాములుకి ముగ్గురు కొడుకులని, అందులో ఇద్దరు ప్రమాదాల్లో చనిపోయారు. రాములు మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది

సర్వశిక్ష అభియాన్ డిప్యూటీ డైరెక్టర్ గీత

రాజుపాలెం, జూన్27(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదువుకోవాలని సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఎస్.గీత విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లను పరిశీలించారు. కిట్లు మరికొంత మందికి అందాల్సి ఉందని రెండుమూడు రోజుల్లో మిగిలిన విద్యార్థులకు అందజేస్తామని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదువుకుంటే అందరికి మంచి మార్కులు వస్తాయన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసే కిట్స్ నాణ్యత విషయంలో రాజీ పడకుండా మంచివి ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఆమె రుచి చూశారు. అదే విధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోనూ విద్యార్థి కిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జూలై 5న తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులందరు హాజరుకావాలని తెలిపారు. ఆమె వెంట అధికారులు వనజ, ఎంఈవోలు మల్లికార్జునశర్మ, నరసింహారావు, హెచ్ఎం శైలజ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో జిమ్నాస్టిక్స్‌లో ప్రతిభ చాటిన యజ్ఞశ్రీ అనే విద్యార్థినికి ఇంటర్మీడియెట్‌లో ప్రవేశం కల్పించాలని డిప్యూటీ డైరెక్టర్ కేజీబీవీ అధికారులకు సూచించారు.



విద్యార్థినికి బూట్లు అందజేస్తున్న సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఎస్.గీత

తప్పు చేసిన వారిని వదిలిపెట్టం

● డీసీసీబీ చైర్మన్ మక్కెన

గుంటూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): బ్యాంకు రుణాల మంజూరులో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిని వదిలిపెట్టేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హెచ్చరించారు. బ్రాడీపేటలోనున్న ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో సీఈవో కృష్ణవేణి అధ్యక్షతన శుక్రవారం బ్యాంకు వార్షిక మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా 2024-25 వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. చైర్మన్ మక్కెన మాట్లాడుతూ బ్యాంకు రూ. 6 వేల కోట్ల టర్నోవర్‌తో రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. దీన్ని మరింత అభివృద్ధి చేసి మొదటి స్థానంలోకి తీసుకురావాలని సూచించారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది సమష్టిగా బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం ఖరీఫ్ పంటల సాగు మొదలైన నేపథ్యంలో సీజన్‌లో రైతులకు రుణ సాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందుల్లేకుండా రైతులకు రుణాలను అందించాలన్నారు. సమావేశంలో బ్యాంకు అధికారులు, పీఏసీఎస్‌ల పర్సన్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ మక్కెన, వేదికపై సీఈవో కృష్ణవేణి

రైలు ప్రమాదాల.. సహాయక చర్యలపై మాక్ డ్రిల్

పొన్నూరు టౌన్(చేబ్రోలు), జూన్27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేజెండ్ల వద్ద రైలు ప్రమాదాలపై శుక్రవారం రైల్వే శాఖ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో వేజెండ్ల, సుద్దపల్లి రైలు గేట్లకు సమీపంలో ప్రమాదం జరిగిందని పలువురికి, గాయాలు అయ్యాయని 108 వాహనాలకు సమాచారం అందించారు. చేబ్రోలు, వట్టిచెరుకూరు మండలాలకు చెందిన 108 అంబులెన్స్‌లతో పాటు రైల్వేశాఖకు చెందిన పలు వాహనాలు ఘటనా స్థలం వద్దకు హుటాహుటిన చేరుకున్నాయి. వాహనాల హడావిడి గమనించిన స్థానికులు పెను ప్రమాదం జరిగి ఉంటుందని భావించి ఘటనా స్థలానికి వచ్చారు. రైల్వేశాఖకు చెందిన ఏఆర్పీ రైలు కూడా సంఘటనా స్థలానికి చేరుకోవడంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే డీఎస్ శేషు, ఇతర అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నామని చెప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో అన్ని వ్యవస్థలను అప్రమత్తంగా ఉంచడానికి ఈ రైలు మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. అలాగే రైలు పట్టాలపై తనిఖీలు నిర్వహించారు.



వేజెండ్ల వద్ద రైలు ప్రమాదంపై మాక్ డ్రిల్ చేస్తున్నరైల్వే సిబ్బంది

ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రిజర్వేషన్ కోటా సవరణ

● ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న మరిన్ని బెర్తులు

గుంటూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గుంటూరు మీదగా ప్రయాణించే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రిజర్వేషన్ కోటాలను రైల్వే శాఖ సవరించింది. దీని వల్ల ప్రయాణికులు వివిధ తరగతుల బోగీలలో బెర్తులు మరిన్ని అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు శుక్రవారం రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో ఒకసారి ప్రయాణించే 12755 కాకినాడ - భావనగర్ ఎక్స్‌ప్రెస్‌లో ఫస్టు ఏసీ 10, ఏసీ టూటైర్ 23, ఏసీ త్రీటైర్ 126, ఏసీ త్రీటైర్ ఎకానమి 45, స్లీపర్ క్లాస్‌లో 31 బెర్తులు గుంటూరు రిమోట్ లొకేషన్‌లో అందుబాటులోకి రానున్నాయి. అలానే తత్కాల్, ప్రీమియం తత్కాల్ కోటాలలోనూ బెర్తుల సంఖ్యని రైల్వే శాఖ పెంచింది. తత్కాల్ కోటాలో ఏసీ టూటైర్ 32, ఏసీ త్రీటైర్ 88, ఏసీ త్రీటైర్ ఎకానమి 32, స్లీపర్ 32, ప్రీమియం తత్కాల్‌లో ఏసీ టూటైర్ 16, ఏసీ త్రీటైర్ 44, ఏసీ త్రీటైర్ ఎకానమి 16, స్లీపర్ 16 బెర్తులు ప్రయాణికులు బుకింగ్ చేసుకోవడానికి అందుబాటులోకి వచ్చాయి. అలానే ఈ రైలు జూలై 17 నుంచి ఎల్‌హెచ్‌బీ బోగీలతో ప్రయాణించనుంది. 17230 సికింద్రాబాద్ - త్రివేంద్రం శబరి ఎక్స్‌ప్రెస్‌లో గుంటూరు రిమోట్ లొకేషన్‌కు ఏసీ టూటైర్‌లో 2, ఏసీ త్రీటైర్‌లో 8, స్లీపర్ క్లాస్‌లో 26 బెర్తులు అందుబాటులోకి వచ్చాయి. తత్కాల్, ప్రీమియం తత్కాల్‌లో అయితే స్లీపర్ క్లాస్‌లో 72 బెర్తులు చొప్పున అందుబాటులో ఉంటాయి. ఏసీ టూటైర్ 16, ఏసీ త్రీటైర్ 44 బెర్తులు చొప్పున అందుబాటులోకి వచ్చాయి. 12805 విశాఖపట్టణం - లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు గుంటూరు రిమోట్ లొకేషన్ సవరించిన అనంతరం 19 ఏసీ చైర్‌కారు, 16 ఏసీ త్రీటైర్ ఎకానమి, 390 సెకండ్ సిట్టింగ్ ఉంటాయి.

ఆగస్టు 26, 28, 30 తేదీల్లో ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రద్దు

గుంటూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తాడి - దువ్వాడ సెక్షన్‌లో ట్రాక్ పనుల నిమిత్తం ఆగస్టు 26, 28, 30 తేదీల్లో ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ని రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22875 విశాఖపట్టణం - గుంటూరు, 22876 గుంటూరు - విశాఖపట్టణం ఉదయ్ ఎక్స్‌ప్రెస్ పైన పేర్కొన్న రోజుల్లో సర్వీసులు నడవవని వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొండవీడు కోట సందర్శనకు మంత్రి లోకేశ్‌కు ఆహ్వానం

● అభివృద్ధిపై విన్నవించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



మంత్రి లోకేశ్ ను కలిసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కొండవీడు కోటను సందర్శించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంత్రి లోకేశ్‌ను శుక్రవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి చారిత్రక పర్యాటక ప్రదేశమైన కొండవీడుకు తగిన గుర్తింపు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కొండవీడు పర్యటనకు లోకేశ్ సానుకూలంగా స్పందించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా త్వరలో నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల గురించి లోకేశ్‌తో చర్చించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలోని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను లోకేశ్ కు తెలియజేసినట్లు వివరించారు. తల్లికి వందనం పథకం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు చెక్ పెట్టినట్లయిందని తెలిపి.. లోకేశ్‌ను అభినందించినట్లు పేర్కొన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 19.58 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

40,045 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 33,890 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,045 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 4,408 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13000
నెంబరు. 5	10000	13300
273	---	----
341	10000	13200
4884	---	---
సూపర్ 10	---	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13500
షార్క్-1	---	---
బ్యాడిగి	10000	13000
దేవనూరు డీలక్స్	------	------

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9800	11000
ఏసీ కామన్ వెరైటీ		
334	9700	13000
నెంబరు. 5	10000	13300
273	10000	12500
341	10000	13400
4884	10000	12500
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13600
బ్యాడిగి	10000	13000
దేవనూరు డీలక్స్	----	----
తాలుకాయలు	4500	7000

చెవి దిద్దులు లాక్కెళ్లిన దుండగులకు దేహశుద్ధి

కృష్ణాపురం(శావల్యాపురం)జూన్27(ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలి చెవి దిద్దులను బలవంతంగా లాక్కెళ్లిన దుండగుల్ని గ్రామస్థులు వెతికి పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మండలంలోని పోట్లూరు పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. వివరాల మేరకు గ్రామానికి చెందిన వృద్ధురాలు వడ్లమూడి వెంకటరమణమ్మ కుటుంబ సభ్యులు బయటకెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉంది. దీనిని గమనించిన అదే గ్రామానికి చెందిన కొండ్రముట్ల వెంకటరామారావు, పోట్లూరి ప్రసాదు ఇద్దరూ వెంకటరమణమ్మపై దాడిచేసి చెవుల కున్న దిద్దులను బలవంతంగా లాక్కొనేందుకు ప్రయత్నించారు. దీంతో వెంకటరమణమ్మ పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల గ్రామస్థులు అక్కడికి చేరుకొన్నారు. దీంతో ఇద్దరు దుండగులు పరారై ఇంటి వెనుకనున్న శావల్యాపురం మేజర్ కాలువ గూనల్లో దాక్కున్నారు. గ్రామస్థులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి శావల్యాపురం పోలీసులకు అప్పగించారు. రమణమ్మ కుమార్తె పేరమ్మ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ లేళ్ళ లోకేశ్వరరావు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో సభ్యుల నియామకం

గుంటూరు (విద్య) జూన్ 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో సభ్యుల నియామకం కోసం ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 ప్రకారం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు జూలై 5లోగా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ జూనియర్ కళాశాల (సత్తెనపల్లి)లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.పద్మ శుక్రవారంలో ఒక ప్రకటనలో తెలిపారు. సివిక్స్, బోటనీలో బోధన అందించాలని, అభ్యర్థులు ఆయా సబ్జెక్టుల్లో పీజీ పూర్తి చేసి కనీసం 50 శాతం మార్కులు పొంది ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని, 30న ఇంటర్వ్యూ, డెమో క్లాసులకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

గ్రావెల్ లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

యడ్లపాడు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పర పాలెం గ్రామ పరిధిలో ఉన్న కొండ క్వారీల లారీలను గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. గ్రావెల్ తవ్వకాలు నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు. ఇటీవల గ్రామస్తులు నిబంధనలకు విరుద్ధంగా క్వారీయింగ్ చేస్తున్నారని కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. క్వారీలో బ్లాసింగ్ చేయడం వల్ల తమ ఇళ్ల బీటలు వారుతున్నాయని అందులో పేర్కొన్నారు. బ్లాస్టింగ్ వల్ల పెద్ద ఎత్తున వచ్చే దుమ్మూధూళితో నీరు, గాలి కలుషితమై వ్యాధులతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో నరసరావుపేట ఆర్డీవో మధులతో క్వారీల తనిఖీలు కూడా చేపట్టారు. ఆ సమయంలో క్వారీయింగ్ నిలిపివేసి, ఆర్డీవో వెళ్లిపోగానే ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు విచారణ పూర్తయ్యే వరకు క్వారీ పనులు నిలుపదల చేయాలంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. లారీలను అడ్డుకున్న విషయం తెలుసుకున్న తహసీల్దార్ విజయశ్రీ గ్రామస్తులతో మాట్లాడారు. సీఎం పర్యటనలో ఉన్నానని, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో.. గ్రామస్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



లారీని అడ్డుకున్న ఉప్పరపాలెం గ్రామస్థులు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి

వినుకొండటౌన్, జూన్ 27, (ఆంధ్రజ్యోతి): మట్టి అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో విదుత్ స్తంభం విరిగి డ్రైవర్‌పై పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని దొండపాడు, పానకాలపాలెం గ్రామాల మధ్య శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. దొండపాడు సమీపంలోని లింగమయ్య కొండ నుంచి సుమారు 20 ట్రాక్టర్ల ద్వారా పానకాలపాలేనికి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. పానకాలపాలేనికి చెందిన ఏగినాటి డ్రైవర్ మటం నాసరయ్య (52) ట్రాక్టర్‌ను మితి మీరిన పంట పొలం వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టాడు. స్తంభం విరిగి విద్యుత్ వైర్లు ట్రాక్టర్ పై పడడంతో నాసరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు. బంధువులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గృహానికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



విలపిస్తున్న కుటుంబ సభ్యులు

రాజధాని రైతులకు కౌలు చెల్లించాలి

సమస్యలు పరిష్కరించాలని సీఎంకు ముప్పాళ్ల లేఖ

అమరావతి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రాజధానికి భూములిచ్చిన రైతులకు కాలయాపన లేకుండా కౌలు చెల్లించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన లేఖ రాశారు. రాజధాని ప్రాంతంలో రైతులకిచ్చిన రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల అభివృద్ధికి సత్వరమే నిధులు కేటాయించి, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్తు లైన్లు తదితర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. రైతులకు కష్టమొచ్చినప్పుడు తమ ప్లాట్లను బ్యాంకులో తనఖా పెట్టుకుని రుణం పొందే అవకాశం కల్పించాలన్నారు. రాజధానిలో ఉన్న విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఫీజుల భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లోని విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

చోరీకి కేసులో నిందితుడి అరెస్టు

●రూ.2 లక్షల వెండి వస్తువులు స్వాధీనం

పొన్నూరు టౌన్ (ఆంధ్రజ్యోతి) జూన్ 27: ఇటీవల జరిగిన చోరీ ఘటనలో నిందితుడిని రూరల్ పోలీసులు అరెస్టు చేసి రూ.2 లక్షల విలువైన వెండి వస్తువులను శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. రూరల్ పోలీసుల కథనం.. ప్రకారం పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో గత మంగళవారం జాగర్లమూడి చాముండేశ్వరి గృహంలో గుర్తుతెలియని దుండగులు బీరువాలోని 6 కిలోల వెండి సామగ్రి చోరీ చేశారు. రూరల్ ఎస్ఐ గండు కిరణ్, సీఐ వై.కోటేశ్వరరావు విచారణ చేపట్టారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు అడ్డ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఎస్.ఏసు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద చోరీకి గురైన వెండి వస్తువులు లభించాయి. మంగళగిరి కొత్తపేటకు చెందిన ఏసును అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ కోటేశ్వరరావు తెలిపారు మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు వివరించారు.

రెండు లారీలు ఢీ: డ్రైవర్ మృతి

రొంపిచర్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్ల ఎస్సీ కాలనీ వద్ద ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వెనుక లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. ఎస్ఐ మణికృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని పొక్లెయినర్ సాయంతో సదరు డ్రైవర్‌ను బయటకు తీసి నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చామని, పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉందని చెప్పారు.

బాలిక మృతిపై కేసు నమోదు

యడ్లపాడు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): వైద్యం వికటించి బాలిక మృతి చెందిన ఘటనలో మెడికల్ షాపు యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక శ్రీలక్ష్మీ మెడికల్ షాపు యజమాని, ఆర్ఎంపీ అయిన సురేష ఈ నెల 17న జగ్గాపురం గ్రామానికి చెందిన బొంతా అక్ష పెద్ద కుమార్తె షాలిని(10)కి వైద్యం చేశాడు. వ్యాధి నిర్ధారణ చేయకుండా బాలిక తల్లి చెప్పి లక్షణాల ఆధారంగా సెలైన్, ఇంజక్షన్‌లు చేశాడు. వైద్యం వికటించి బాలిక అపస్మారక స్థితికి వెళ్లింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి బాలికను తీసుకెళ్లారు. అక్కడి వైద్యుడు బాలికను పరీక్షించి గుంటూరు తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. అదే రోజు రాత్రి జీజీహెచ్‌లో చేర్పించగా.. చికిత్స పొందుతూ బాలిక గురువారం మృతి చెందింది. బాలిక బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు.



పెట్రోల్‌బంకును ప్రారంభిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి, చిత్రంలో ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ, ఎం.కొండయ్య, సలగలరాజశేఖర్‌బాబు

పెట్రోల్ బంకుతో పలువురికి ఉపాధి : కలెక్టర్

కర్లపాలెం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయటం ద్వారా ఎంతోమందికి ఉపాధితోపాటు ప్రజలకు నాణ్యమైన పెట్రోల్ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. కర్లపాలెం పంచాయతీ పరిధిలో నల్లమోతువారిపాలెం సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పి) బంకును ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఏర్పాటు చేయగా కలెక్టర్ జె.వెంకటమురళి, ఎమ్మెల్యేలు ఎం.కొండయ్య, ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ, బుడా ఛైర్మన్ సలగల రాజశేఖరబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణలు కలిసి శుక్రవారం ప్రారంభించారు. నరేంద్రవర్మ నూతన పెట్రోల్ బంకు ఏర్పాటు చేసినందుకు కలెక్టర్ జె.వెంకటమురళి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వేగేశన నరేంద్రవర్మ, పలువురు నాయకులు పలు వాహనాలకు పెట్రోల్ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు వేగేశన రాకేష్ వర్మ, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, టీడీపీ నాయకులు నక్కల వెంకటస్వామి, పిట్ల వసంతరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, ఏపూరి భూపతిరావు, షేక్ బాజీ, విజయనాగరాజు, మునిపల్లె చిన్న, టీడీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గానుగ కేంద్రం ద్వారా స్వచ్ఛమైన నూనె : కలెక్టర్

కర్లపాలెం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : గానుగ కేంద్రంలో వినియోగదారులకు వారి ఎదుటనే స్వచ్ఛమైన నూనె లభ్యమౌతుందని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. మండలంలోని దమ్మనవారిపాలెంలో యూనియన్ బ్యాంక్ సహకారంతో దమ్మనవారిపాలెం సర్పంచ్ గుర్రపుసాల వెంకటేశ్వరమ్మ, జగ్గయ్యలు నూతనంగా ఏర్పాటు చేసిన గానుగ నూనె కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. స్వచ్ఛమైన మంచి నూనెను ప్రజలకందించేందుకు గానుగ సెంటర్‌ను ఏర్పాటు చేసిన వెంకటేశ్వరమ్మను కలెక్టర్ అభినందించారు. ప్రజలకు నాణ్యమైన పలురకాల నూనెలను అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కేసాని మానస తదితరులు పాల్గొన్నారు.

ప్రతి స్కాన్ సెంటర్ నిబంధనలు పాటించాలి

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ప్రతి స్కాన్ సెంటర్ వారు పీసీపీఎన్‌డీటీ నిబంధనలను తప్పకుండా పాటించాలని డాక్టర్ వీరబ్రహ్మం అన్నారు. బాపట్ల ఆర్డీవో కార్యాలయంలో పీసీపీఎన్‌డీటీ బాపట్ల సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీమెంబరు అప్రాప్రియేటివ్ అథారటి కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి స్కాన్ సెంటర్‌ల వారు రెన్యువల్ చేయించాలన్నారు. అదేవిధంగా ఆషా వర్కర్లు, ఎఎన్ఎంలు ఆడపిల్లల ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ లలిత రాజేశ్వరి, ఎన్జీవో ప్రసాదరావు, డిప్యూటీ డెమో బి.మరియమ్మ, హెచ్‌ఈ అరుణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న అధికారులు

దత్తత గ్రామాభివృద్ధికి బాపట్ల వ్యవసాయ కళాశాల కృషి

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : దత్తత గ్రామాభివృద్ధికి బాపట్ల వ్యవసాయ కళాశాల కృషి చేస్తుందని కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.లలిత అన్నారు. కళాశాల దత్తత గ్రామమైన కావూరివారిపాలెం శుక్రవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పశువులను పరిశీలించి వ్యాధుల నివారణ చర్యలు చేపట్టారు. అదేవిధంగా ప్రధాన పంటగా ఉన్న వేరుశనగ, మిరప పంటలలో పురుగులు, తెగుళ్ళ నియంత్రణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని శాస్త్రీయంగా పరిష్కారాలు సూచించారు. కార్యక్రమంలో కళాశాల పశు వైద్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల బస్సులన్నీ ఫిట్‌నెస్ కలిగి ఉండాలి

● జిల్లా రవాణా అధికారి పరంధామరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పరంధామరెడ్డి

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవులు ముగియటంతో పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సులన్నీ తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని జిల్లా రవాణా అధికారి టీకే పరంధామరెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని డ్రైవర్లుగా నియమించవద్దని, డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అర్హులైన డ్రైవర్‌లను మాత్రమే బస్సులను నడుపుటకు అనుమతించాలని విద్యాసంస్థల యజమానులను ఆయన కోరారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ తనిఖీలలో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూములను ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

● సీపీఎం సెంట్రల్ కమిటీ సభ్యురాలు రమాదేవి

బాపట్లరూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : అడవిపంచాయతీ పరిధిలోని ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ కాల్వ సీమౌత్ వద్ద ఉన్న మత్స్యకారుల భూములను ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం సెంట్రల్ కమిటీ సభ్యురాలు డి.రమాదేవి డిమాండ్ చేశారు. ఆమె సీమౌత్ వద్ద ఆక్రమణకు గురైన ప్రదేశాన్ని శుక్రవారం మత్స్యకారులతో కలిసి పరిశీలించి వారికి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల బోట్‌ల నిలుపుదలకు లంగర్‌లు వేసుకునేందుకు ఉపయోగపడే ఈ స్ట్రయిట్ కట్ కాల్వను కొంతమంది కార్పొరేట్ వ్యక్తులు ఆక్రమించటం జరిగిందన్నారు. తక్షణమే మత్స్యకారుల సమస్యకు పరిష్కారం చూపకపోతే ఉద్యమాలు తీవ్రరూపం దాల్చుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎన్.బాబురావు, జిల్లా కమిటీ సభ్యులు పి.కొండయ్య, జి.ఏసుబాబు, ఓడరేవు మాజీ సర్పంచ్ రమణ, మత్స్యకారులు పాల్గొన్నారు.



మత్స్యకారులతో మాట్లాడుతున్న సీపీఎం సెంట్రల్ కమిటీ సభ్యురాలు రమాదేవి

చందోలు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిగా సుహానాబేగం



షేక్ సుహానాబేగం

పిట్టలవానిపాలెం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు ప్రభుత్వప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిగా షేక్ సుహానా బేగం శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆమె కర్లపాలెం ప్రభుత్వ వైద్యశాల ప్రాథమిక వైద్యాధికారిణిగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారిణి సుహానాబేగం మాట్లాడుతూ ప్రజలకు విశేష వైద్య సేవలందిస్తామని అన్నారు. సుహానా బేగంను వైద్యశాల సిబ్బంది, పూలబొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు

● ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని మున్సిపాలిటిల్లోను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ లాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో శుక్రవారం జిల్లా స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏవిధంగా ఏర్పాటు చేయాలి, దాని విధివిధానాలు ఏవిధంగా ఉండాలి, ఏఏ కోర్సులు ప్రవేశపెట్టాలి అనే దానిపై అధికారులతో ఎంపీ చర్చించారు.

బాపట్ల పార్లమెంట్ పరిధిలో నైపుణ్యం లేనివారు నిరుద్యోగులు సుమారుగా 9 లక్షల మంది ఉంటారని అంచనా వేశారు. వీరికి ఉన్న ఆసక్తి మేరకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు వచ్చే కోర్సులు, జాతీయ, రాష్ట్రస్థాయి, రీజనల్ స్థాయిలో ఉద్యోగం వచ్చే కోర్సులను గుర్తించాలని అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లలో విధిగా కౌన్సెలింగ్ సెంటర్, ట్రైనింగ్ సెంటర్, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి ఎంఎస్‌ఎంఈ ద్వారా ఏవిధంగా లోన్‌లు మంజూరు చేయించాలనే అంశంపై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆ కమిటీలో బ్యాంక్ అధికారులతోపాటు ఎవరెవరు ఉండాలి అనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ అధికారి రవీంద్రబాబు, బాపట్ల జిల్లా ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్కిల్‌డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, అందుకు అనువైన స్థలం కోసం బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం స్థల అన్వేషణ చేశారు. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ముందుగా కౌన్సెలింగ్ సెంటర్ తర్వాత ట్రైనింగ్ సెంటర్, ఎంఎస్‌ఎంఈ బ్యాంక్‌రుణాలను అందజేయటానికి కమిటీ ఉండేవిధంగా భవన సముదాయాలను నిర్మించాలని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు.



కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవనాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ, లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్

బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తా : ఎంపీ తెన్నేటి

కర్లపాలెం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ కేసాని మానస, యూనియన్‌బ్యాంక్ విశ్రాంత చీఫ్ మేనేజర్ మెండు మహేంద్రభాస్కరరావు శుక్రవారం ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కర్లపాలెం యూనియన్ బ్యాంక్‌శాఖకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని మేనేజర్ మానసకు తెలిపారు.



అడవిపంచాయతీ ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్ కాల్వను పరిశీలిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి, అధికారులు

ఈపూరుపాలెం కాల్వ పనులకు నిధులు

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం అడవిపంచాయతీ ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ కాల్వ సిమెంట్ కాంక్రీట్ పనులకు 2 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేయటం జరిగిందని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ కాల్వను శుక్రవారం ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ వివాదానికి కారణమైన భూమిపై కమిటీ చేశామన్నారు. సీమౌత్ అభివృద్ధి కొరకు 2 కోట్లు మంజూరయ్యాయన్నారు. సీమౌత్ కాల్వ వద్ద డ్రెడ్జింగ్ ద్వారా పూడిక వెలికితీత పనులు త్వరలో ప్రారంభించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీమౌత్ తీరప్రాంతంలో జెట్టి నిర్మాణం చేపడుతామన్నారు. జెట్టి నిర్మాణంతో మత్స్యకారులు పడవలు నిలుపుటకు సులువుగా ఉంటుందన్నారు. ఆరు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న బాపట్ల టౌన్ సీఐ రాంబాబు

బాపట్ల రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాపట్ల కాలేజి ఆఫ్ ఫార్మసీలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఈజీకే మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల టౌన్ సీఐ ఆర్.రాంబాబు పాల్గొని మాట్లాడుతూ యువత తమ జీవితాలను మాదకద్రవ్యాల వలన ఎంతో నష్టపోతున్నదని తెలిపారు. విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని, విద్యార్థులకు తెలిసిన సమాచారాన్ని 1972 కు డయల్ చేసి పంచుకోవచ్చునని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.పూర్ణచంద్రరావు, ఎన్‌సీసీ అధికారి సీహెచ్ సుష్మా, అధ్యాపకులు, 33వ వార్డు మహిళా పోలీసు ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల వ్యవసాయ శాఖ ఏడీఏగా ధనరాజ్



ధనరాజ్

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల వ్యవసాయశాఖ ఏడీఏగా ధనరాజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో వివిధ హోదాలలో పని చేసి అద్దంకిలో బాధ్యతలు చేపడుతూ సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల వచ్చినట్లు తెలిపారు. గతంలో బాపట్లలో వ్యవసాయశాఖాధికారిగా పని చేశానని, ఈప్రాంతంపై, రైతులపట్ల అనుభవం ఉందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందించే వ్యవసాయ పనిముట్లను వారికి అందజేసి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనుకూల వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

పురుగులు వల్ల ప్రజలకు ఇబ్బందులు : ఎంపీటీసీ

కర్లపాలెం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ఎఫ్‌సీఐ గోదాం నుంచి ముక్క పురుగులు విపరీతంగా వస్తున్నాయని, దీనివల్ల నల్లమోతువారిపాలెం, ఎంపీ రాజుపాలెం, సత్యవతిపేట గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు పాల్గొన్నారు.



కూలీల హాజరుశాతాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు తదితరులు

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

కర్లపాలెం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలం సమ్మెటవారిపాలెంలో ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు పరిశీలించారు. కూలీల హాజరు శాతాన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఏపీవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ఆర్థికంగా వెనుకబడిన కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం భట్టిప్రోలులో విలేకర్లతో మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం గతంలో కాపులకు ఐదు శాతం కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినా రిజర్వేషన్ అమలు చేయలేదన్నారు. అన్ని జిల్లాల్లో కాపు కార్పొరేషన్ ద్వారా కాపు భవన్‌లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు నిధులు కూడా మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం కాపులు పని చేయాలని, విచ్ఛిన్నం కోసం చేసే కుట్రలను ఎదుర్కోవాలని ఆయన కాపులకు పిలుపునిచ్చారు.

గుర్నాథనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం

నిజాంపట్నం(రేపల్లె), జూన్ 27(ఆంధ్రజ్యోతి) : రహదారుల సమస్యను పరిష్కరించటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. నిజాంపట్నం మండలం గుర్నాథనగర్‌లో ఎన్ఆర్‌ఈజీఎస్ గ్రాంట్ ద్వారా రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వంలో సీసీ రోడ్లపై పూర్తి అలసత్వం వహించారని, ప్రయాణికులు ఈ రహదారులతో నానా ఇబ్బందులు పడేవారని వీటిని అధిగమిస్తూ సంవత్సరకాలంలోనే రికార్డుస్థాయిలో రోడ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం గుర్నాథనగర్‌లోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, రావి సాంబశివరావు(చెన్నై), మాజీ జడ్పీటీసీ మేకా శివరామకృష్ణ, కొలసాని రాము, నీటిసంఘం అధ్యక్షుడు రావి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

హైస్కూల్‌కు ప్రింటర్ వితరణ

వేమూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎ.కన్యకా పరమేశ్వరి రూ22 వేల విలువ చేసే వైఫై ప్రింటర్‌ను బహుకరించారు. హెచ్ఎం బద్రినారాయణకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ విజయబాబు, ఉపాధ్యాయులు మధుమయి, నరసింహారావు, పార్థసారధి, రాంబాబు, శాంతిశ్రీ, భాగ్యమ్మ, రాణి, థెరిసమ్మ తదితరులు పాల్గొని దాత కన్యకపరమేశ్వరికి అభినందనలు తెలిపారు.

విద్యార్థికి వీల్‌చైర్ అందజేత

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగ విద్యార్థికి దాత అందించిన వీల్‌ఛైర్‌ను ఎంఈవో ఎం.దేవరాజ్ అందజేశారు. మండల పరిధిలోని కోనేటిపురం ఎంపీపీఎస్ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న మోర్ల పూర్ణేశ్వరరావు అనే దివ్యాంగ విద్యార్థికి సూరేపల్లి వీపీ అండ్ జీఎస్ఎం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న కూచిబోట్ల శ్రీనివాసశర్మ అందజేసిన వీల్‌ఛైర్‌ను శుక్రవారం ఎంఈవో చేతుల మీదుగా విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం బీఎస్‌వీ పద్మరాణి, ఉపాధ్యాయులు మేరీ ఇవాంజలిన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంతోనే మెరుగైన జీవనవిధానం

నగరం, జూన్ 27(ఆంధ్రజ్యోతి) : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారానే అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించవచ్చని మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని సజ్జావారిపాలెం, ఉల్లిపాలెం గ్రామాలలో పారిశుధ్యంపై శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా మండలంలోని పంచాయతీలలో ఇంటింటి చెత్తసేకరణ రహదారులు శుభ్రం అనే అంశంపై సచివాలయ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించామని, శుభ్రమైన తాగునీరు అందించటంపై దృష్టిసారించాలని పంచాయతీకార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలు

కొల్లూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో వాహనదారుడు శుక్రవారం తీవ్రంగా గాయపడ్డాడు. చుండూరుకు చెందిన పడాల సప్తగిరి కొల్లూరు మండలం సుగ్గునలంకలో తన భార్య పుట్టింటిలో ఉండటంతో ద్విచక్ర వాహనంపై అత్తారింటికి వెళుతుండగా పెదలంక ఎరువుల దుకాణాల వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ఆటోకు ఉన్న ఇనుప చువ్వ మోకాలి పైభాగంలో దిగబడి మరో వైపునకు చొచ్చుకు వచ్చింది. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు తీసుకువెళ్లాలని సూచించినట్లుగా క్షతగాత్రుని బంధువులు తెలిపారు.

రైలుకిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

బాపట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జమ్ములపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద సుమారు 60 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించటం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

ఐక్యతాభావాన్ని పెంపొందిస్తున్న ముస్లింలు

● మాజీ మంత్రి మోపిదేవి

నిజాంపట్నం(రేపల్లె), జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ఐక్యతాభావాన్ని పెంపొందించుకోవటంలో ముస్లింలు ముందువరుసలో ఉంటారని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నిజాంపట్నంలో నూతనంగా నిర్మించిన మస్జిద్-ఏ-క్యూబాను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపట్నంలోని ముస్లిం యువత దేశరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం మంత్రిసోదరుడు శివప్రసాద్ మాట్లాడుతూ ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముస్లీం పెద్దలు మోపిదేవి వెంకటరమణారావు, అనగాని శివప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్రా సుబ్బయ్య, బొమ్మిడి రామకృష్ణ, మోపిదేవి హరనాథబాబు, ప్రసాదం వాసుదేవ, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి మోపిదేవి, మంత్రి సోదరుడు శివప్రసాద్‌లను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే వేదిక

● టీడీపీ రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి జీవీ

రేపల్లె, జూన్ 27(ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి జీవీ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తుందని, వారు ఇచ్చిన ఫిర్యాదులన్నీ పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. మొత్తం 60 ఫిర్యాదులు అందాయని, వాటిల్లో ఎక్కువగా కొత్త ఇళ్ళస్థలాలు మంజూరు చేయ్యాలని, అదేవిధంగా పెన్షన్‌లు, రహదారులు, రేషన్ కార్డులతో పాటు ల్యాండ్ టైటిల్‌డీడ్‌లు, అడంగల్స్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని పరిశీలించి ఆయా కార్యాలయాలకు పంపి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా సూర్యరాజు, వడ్డే లక్ష్మీజీ, భైరవ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్న టీడీపీ రాష్ట్ర చేనేతవిభాగం ప్రధాన కార్యదర్శి జీవీ నాగేశ్వరరావు

పశుపోషకులకు సాయమందిస్తున్న ప్రభుత్వం

● వేమూరు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి

అమృతలూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : పశుపోషకులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందజేస్తుందని వేమూరు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి అన్నారు. స్థానిక పశువైద్యశాలలో ప్రభుత్వం రాయితీపై అందించిన దాణాను పూర్ణకుమారి చేతుల మీదగా పశు పోషకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందితే అందుకు అనుగుణంగా వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి బాటలో ఉంటుందన్నారు. 50 శాతం రాయితీపై పశువులను పెంచే రైతులకు ఈ దాణా ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరేంద్రరెడ్డి, సిబ్బంది మల్లేశ్వరరావు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పశు పోషకులకు దాణా అందజేస్తున్న వేమూరు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ పూర్ణకుమారి

13 ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

● సీడీపీవో లక్ష్మీదేవి



సీడీపీవో లక్ష్మీదేవి

వేమూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 13 అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు అమృతలూరు ప్రాజెక్టు అధికారి లక్ష్మీదేవి తెలిపారు. అమృతలూరు మండలంలోని యడవూరు-2 కేంద్రంలో బీసీ-డీ కేటగిరి, వేమూరు మండలం చావలి-3 కేంద్రంలో ఓసీ ఈడబ్ల్యుఎస్, పెరవలి-3 కేంద్రంలో బీసీ-డీ, పెరవలిపాలెం-1 కేంద్రంలో ఓసీ కేటగిరి కింద పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. భట్టిప్రోలు మండలంలోని భట్టిప్రోలు-12 కేంద్రంలో బీసీ-డీ కొల్లూరు మండలంలోని క్రాప-1 కేంద్రంలో ఓసీ కేటగిరి, చుండూరు మండలం యడ్లపల్లి-1 కేంద్రంలో ఓసీ, వలివేరు-1 కేంద్రం ఎస్సీ, అమృతలూరు మండలం మోపర్రు-2 కేంద్రంలో ఎస్సీ, వేమూరు మండలం జంపని-2లో ఎస్సీ కొల్లూరు మండలం కొల్లూరు-1లో ఎస్సీ, దోనేపూడి-2 కేంద్రంలో ఎస్సీ, చుండూరు మండలం తొట్టెంపూడి-2 కేంద్రంలో ఎస్సీ కేటగిరి కింద ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆయా పోస్టుకు దరఖాస్తు చేసేవారు 7వ తరగతి ఉత్తీర్ణత చెంది, దరఖాస్తు చేసుకునే అభ్యర్థిని అదే గ్రామ పరిధిలో నివాసం కలిగి ఉండాలి, తప్పనిసరిగా వివాహిత మహిళ అయి ఉండాలన్నారు. 2025 జూలై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ నోటిఫికేషన్ దరఖాస్తు చేసుకునేందుకు వయో పరిమితి కలిగిన అభ్యర్థులు లేని పక్షంలో 18 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న వారిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఆయాకు రూ.7 వేలు గౌరవ వేతనం ఇవ్వబడుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా అమృతలూరులోని ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

30న జాబ్‌మేళా

చెరుకుపల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న ఉదయం 9.30 గంటల నుంచి చెరుకుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జాబ్‌మేళా జరుగుతుందని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు మదర్‌సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై, డాక్టర్స్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కావూరు, గోదావరి-ఆంధ్రప్రదేశ్ ఆపరేటివ్ సొసైటీ రేపల్లె, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ చందోలు, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ బాపట్ల, చీరాల, డైకిన్ ఏసీ, శ్రీసిటి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీటెక్ అర్హత గల వారు ఈ జాబ్‌మేళాకు హాజరుకావచ్చన్నారు.



అక్టోబర్ నాటికి చెత్త కనిపించకూడదు

- డంపింగ్ యార్డులను సుందరీకరించాలి
- గత పాలకులు చెత్త పన్ను వేస్తే.. మేము సంపద సృష్టిస్తున్నాం
- జిందాల్ పవర్ ప్లాంట్ సందర్శనలో సీఎం చంద్రబాబు

గుంటూరు(కార్పొరేషన్), యడ్లపాడు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : జూన్ 27(ఆంధ్రజ్యోతి): అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డ్‌ల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించడానికి వీల్లేదని, వాటిని సుందరీకరించి ప్రజలకు మంచి ఆహ్లాదాన్ని అందించే పార్కుల్లా తీర్చిదిద్దాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని దోచుకుంటే తాము చెత్త నుంచి సంపద సృష్టిస్తూ, ప్రజలకు ఆదాయం వచ్చేలా చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోని ఎడ్లపాడు మండలం కొండవీడులో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ పవర్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం సందర్శించారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయవాడ, గుంటూరుతో పాటు మొత్తం 12 మున్సిపాలిటీల నుంచి ఘన వ్యర్థాలను ఈ ప్లాంట్‌కు తరలిస్తున్నారని, ప్రతి రోజూ 1,400 మెట్రిక్ టన్నుల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అధికారులు సీఎంకు వివరించారు. వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన సీఎం చెత్త నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

సీఎంకు ఘనస్వాగతం

గుంటూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిందాల్ ప్లాంట్‌లోని హెలిప్యాడ్ వద్ద పల్నాడు, గుంటూరు జిల్లాల నాయకులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు, చదలవాడ అరవిందబాబు, నసీర్ అహ్మద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఏపీఐఐసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, పార్టీ నాయకులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు తదితరులు సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. జిందాల్ ప్లాంట్ సందర్శనలో మంత్రి నారాయణ, హోం మంత్రి అనిత పాల్గొన్నారు.

ప్రజా రక్షణ కోసం.. కృత్రిమ మేధ



ఏఐ నిపుణులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, పక్కన మంత్రులు పెమ్మసాని, అనిత, డీజీపీ

- కృత్రిమ మేధ నిపుణులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- పోలీసుశాఖకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని విజ్ఞప్తి
- ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాలలో ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం



గుంటూరు (విద్య) జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నేర పరిశోధనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (కృత్రిమ మేధ) పాత్ర భవిష్యత్తులో ఎంతో కీలకం కానుందని, ప్రజారక్షణ, సంక్షేమం కోసం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధ ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. చౌడవరంలోని ఆర్ వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏఐ హాకథాన్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్ర బాబు దేశంలోని పలు కృత్రిమ మేధ నిపుణులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ విభాగం వినూత్నంగా ఇటువంటి సాంకే తిక సదస్సును నిర్వహిస్తోందని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు అవసరమైన నైపుణ్యాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు పోలీసు విభాగానికి అందించాలని సూచించారు. నేర పరిశోధనలో మెరుగైన సాంకేతి క పరిజ్ఞానాన్ని వినియోగించి దోషులను సులభంగా పట్టుకుని, శిక్షించే అవకాశం ఏఐ ద్వారా కలుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 160 ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకోగా వాటిలో 50 సంస్థలను ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు సీఎం చంద్ర బాబుకు తమ సంస్థ పోలీస్ విభాగా నికి అందించే సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజ నేయులు పాల్గొన్నారు.



ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభించిన సీఎం

ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ సెంటర్‌ను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎంవీపీ చంద్రశేఖర్ తదితరులు మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా సాంకేతిక విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చి.. వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా (స్టార్టప్ నిపుణులు) తయారు చేయడం లక్ష్యమని వివరించారు. కంపెనీ అవసరాలకనుగుణంగా శిక్షణ ఇస్తూ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు.



కేంద్రమంత్రి పెమ్మసానికి జ్ఞాపికను అందజేస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



సీఎం చంద్రబాబు నాయుడుకి మెమెంటో అందజేస్తున్న డాక్టర్ రాయపాటి శ్రీనివాస్





ఆర్‌వీఆర్ జేసీ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వివిధ జిల్లాల ఎస్పీలు, కళాశాల విద్యార్థులు

ఉపాధికి ఊరట.!

(5వ పేజీ తరువాయి)

రూ.15.79 కోట్లకు రూ.4.73 కోట్లు బిల్లులు చెల్లించనున్నారు. ఈ మేరకు జిల్లాల వారీగా బిల్లులను అప్‌లోడ్ చేశారు. ఈ పనులతో పాటు పాడి రైతులు నిర్మించుకున్న గోకులాలకు కూడా బిల్లులు చెల్లించలేదు. గోకులాల షెడ్‌లకు సబంధించి పల్నాడు జిల్లాలో రూ. 6.03 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.6.23 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.1.26 కోట్లు చెల్లించేందుకు ఏర్పాట్లు జరగుతున్నాయి.

2018కు ముందు బకాయిలు కూడా..

గత టీడీపీ ప్రభుత్వం హయాంలో 2014 నుంచి 2018 లోపు ఉపాధి పథకం కింద చేసిన పనులకు సంబంధించి బిల్లుల బకాయిలు చెలించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో సదరు బిల్లులను విత్‌హెల్డ్‌లో ఉంచారు. ఈ బిల్లులను తిరిగి అమోదించారు. మూడు జిల్లాల్లో రూ.70 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఏడేళ్లుగా పేరుకుపోయిన బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో సదరు పనులు నిర్వహించిన వారికి ఊరట లభించనుంది. బిల్లుల అప్‌లోడ్ చేశామని రానున్న వారంలో బిల్లుల చెల్లింపులు జరిగే అవకాశం ఉందని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు.

బదిలీలు.. ప్రహసనం

(5వ పేజీ తరువాయి)

దాదాపు 2,200 వరకు మిగులు సిబ్బంది ఉన్నట్లు లెక్కతేల్చారు. వీరిని నూతన మార్గదర్శకాల ప్రకారం కొత్తగా కొలువుదీరే సచివాలయాలతో పాటు జనాభా ప్రామాణికంగా సర్దుబాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. మిగులు సిబ్బందిలో అధిక శాతం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఉండగా బాపట్ల జిల్లాలో వీరి సంఖ్య చాలా స్వల్పంగా ఉంది. బదిలీల్లో భాగంగా వీరిని ఎలా సర్దుబాటు చేయాలనే దానిపై ప్రభుత్వానికే స్పష్టత లేకపోవడం గమనార్హం. నూతన జిల్లాలో సచివాలయ సిబ్బంది వివిధ శాఖల్లో డిప్యుటేషన్‌పై రెండేళ్ల నుంచి పనిచేస్తున్నారు. వీరి విషయంలోనూ గందరగోళమే. ఇలాంటి వారి సంఖ్య మూడు జిల్లాల పరిధిలో దాదాపు 450 వరకు ఉన్నట్లు సమాచారం. బాపట్ల, పల్నాడు జిల్లాల్లోనే దాదాపు కనీసం 900 మంది వరకు సిబ్బంది కొరత ఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ పరిస్థితుల్లో సచివాలయాల్లో మిగులు ఉన్న సిబ్బందిని ఆయా ఖాళీల్లో భర్తీ చేసే విధంగా ప్రణాళికలు రచించింది. ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటైన విజన్ కమిటీల్లో కూడా సచివాలయ సిబ్బందినే ఐదుగురిని కేటాయించిన సంగతి తెలిసిందే. ఇన్ని బాలారిష్టాల మధ్యనే బదిలీల తంతు జరుగుతుండడం విస్మయపరిచేదిలా ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మేం ఏ విభాగం కిందకి వస్తాం..

సచివాలయ మహిళా పోలీసుల పరిస్థితి అయితే ఘోరంగా ఉంది. మూడు జిల్లాల పరిధిలో ఉన్న దాదాపు 1,700 మంది మహిళా పోలీసులను ఐసీడీఎస్ గొడుకు కిందకు తేవాలనే ప్రతిపాదనను ఇటీవల ప్రభుత్వం తెచ్చింది. తర్వాత దానిని అటకెక్కించింది. పోలీసు విభాగం కిందనే ఉంచాలనేది ఇంకో నిర్ణయం. ఇదీ ఆచరణ దాల్చలేదు. ఇప్పుడు బదిలీల్లో వీరికి ఇచ్చే ఆప్షన్లు మొదలుకుని విభాగం వరకు అంతటా గందరగోళమే.

ఈపీఎఫ్ హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌లను పరిశీలించాలి



పీఎఫ్ కార్యాలయం ఎదుట ప్రదర్శన చేస్తున్న యూనియన్ నాయకులు

గుంటూరు(తూర్పు), జూన్ 27(ఆంధ్రజ్యోతి): తిరస్కరించిన విద్యుత్ ఉద్యోగుల ఈపీఎఫ్ హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌లను పరిశీలించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యూఈఈయూ) అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, ఎల్.రాజు కోరారు. ఈ మేరకు గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న పీఎఫ్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీసీపీడీసీఎల్ పరిధిలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు. ప్రకాశం జిల్లాల్లో దాదాపు 2,834 మంది ఉద్యోగులు ఈపీఎఫ్‌వోకు దరఖాస్తు చేయగా, కేవలం 619 మందికి మాత్రమే పెన్షన్ నిమిత్తం డిమాండ్ నోటీసులు అందాయని తెలిపారు. మిగిలిన 2,215 ఉద్యోగుల దరఖాస్తులను తిరస్కరించారని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో ఆప్షన్‌లను తిరస్కరించడం సరైన విధానం కాదన్నారు. పాత పెన్షన్ అమలు గాక, హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌లను తిరస్కరించడంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మణరావు, వీరాంజనేయులు, రామ్‌ప్రభాకర్, నాగేశ్వరరావు, రోహిణి కుమార్, బాబుప్రసాద్ పాల్గొన్నారు.

హైటెక్ అంటే.. హేళన చేశారు

(5వ పేజీ తరువాయి)

అని చెప్పారు. రాష్ట్రంలో గుంటూరు, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు తదితర ప్రాంతాల్లో స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణను యువతకు అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్వాంటం కంప్యూటర్ ద్వారా ఉద్యోగ అవకాశాలు విస్తృతం కానున్నట్లు చెప్పారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ నేర పరిశోధనలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే లక్ష్యంగా ఏఐను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

సాంకేతికతకు ఆద్యుడు చంద్రబాబు

హైటెక్ సిటీని నిర్మించి ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణులు తయారు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్‌తో పాటు నాడు మీ సేవ, ప్రభుత్వ కార్యాలయాల్లో డిజిటలైజేషన్, బయోమెట్రిక్ ప్రక్రియలకు శ్రీకారం చుట్టింది చంద్రబాబేనన్నారు. క్వాంటం కంప్యూటర్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం ఆలోచిస్తున్నారన్నారు. సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఏఐ పనిచేస్తుందని, మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ముందంజలో ఏపీ పోలీస్ : డీజీపీ

జాతీయస్థాయిలో మొట్టమొదటి సారి ఏఐ ద్వారా రానున్న రోజుల్లో చట్టాన్ని అమలును చేసేలా హ్యాకథాన్‌ను నిర్వహిస్తున్నట్లు డీజీపీ హరిష్‌కుమార్‌గుప్తా చెప్పారు. రాష్ట్ర పోలీస్ విభాగం మొదటి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో దేశంలో ముందు ఉందన్నారు. గతంలో ఏపీ పోలీస్ రూపొందించిన ఈ-కాప్ ప్లాట్‌ఫామ్ సీసీటీఎన్ఎస్‌గా మారీ జాతీయస్థాయిలో ప్రామాణికంగా ఉందన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధను ప్రధాన పాత్రగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మూడు నెలలు క్రితమే పుట్టిన హ్యాకథాన్ ఆలోచనను 30 మంది సీనియర్ ఐపీఎస్‌లు, 4సైట్ ఏఐ నాలెడ్జ్ భాగస్వామితో కలసి నిర్వహిస్తున్నామన్నారు. సిలికాన్ వ్యాలీ, గ్లోబల్ ఏఐ కమ్యూనిటీ బృందాలు ఈ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ నాగలక్ష్మి, ఐపీఎస్ ఆఫీసర్ దీపికాపాటిల్, ఐజీ ఆపరేషన్ అండ్ టెక్నికల్ సర్వీసెస్ శ్రీకాంత్, ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, ఆర్‌వీఆర్‌జేసీ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘అద్వికా’లో అంతా పెద్దవారే!



విజయవాడలోని అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం

- పెట్టుబడులు పెట్టినవారంతా ప్రముఖులే..
- ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలే ఎక్కువ
- లిస్టులో పోలీసులు, వైద్యులు కూడా..
- కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఏలూరు జిల్లాలవారు
- ట్రేడింగ్ కంపెనీ, పీఎస్‌కు బాధితుల క్యూ
- అధిక వడ్డీ ఆశచూపి ఆకర్షించిన ఎండీ ఆదిత్య
- 1,200 మంది ఖాతాదారులు.. రూ.300 కోట్ల పెట్టుబడి
- బోర్డు తిప్పేయడంతో లబోదిబోమంటున్న బాధితులు
- సొమ్మంతా హవాలాలో దుబాయి చేరినట్టు గుర్తింపు
- ల్యాప్‌టాప్‌లో బయటపడిన ఆదిత్య రాసలీలలు

విజయవాడ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : రూ.లక్ష పెట్టుబడి పెడితే, నెలకు రూ.6 వేలను వడ్డీగా చెల్లిస్తామని చెప్పి ఏజెంట్లు, ఖాతాదారులకు ఝలక్ ఇచ్చిన విజయవాడలోని అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్యతో పాటు కిరణ్ అనే ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అయితే, ఆదిత్య చేసిన లీలలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. 1,200 మంది ఖాతాదారుల నుంచి రూ.300 కోట్లను పెట్టుబడిగా వసూలుచేసి బోర్డు తిప్పేయడంతో ఈయన లీలలు వెలుగులోకి వస్తున్నాయి. ఆదిత్య.. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎదురుగా, ఈఎస్ఐ రోడ్డులో ఉన్న ఫార్చ్యూన్ హైట్స్‌లో అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నిర్వహిస్తున్నాడు. ఐదేళ్ల కిందట ప్రారంభించాడు. పెట్టుబడి పెట్టినవారికి నెలకు రూ.6 వేల వడ్డీని గత డిసెంబరు వరకు చెల్లించాడు. ఆ తర్వాత నుంచి చెల్లింపులు ఆలస్యమయ్యాయి. దీంతో కొంతమంది పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. ఆదిత్య ఇస్తున్న వడ్డీ సాధారణ, మధ్య తరగతి వారినే కాదు.. ప్రముఖులను కూడా ఆకర్షించింది. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు, వైద్యులు ఇక్కడ లక్షలు పెట్టుబడి పెట్టారు. రాష్ట్రమంత్రి అనుచరులు, కేంద్రమంత్రి సహాయకులు కూడా ఉన్నట్టు తెలిసింది. ఇలా పెట్టుబడులు పెట్టిన వారికి అసలు ఆదిత్య అంటే ఎవరో తెలియదు. అతని ముఖం కూడా చూడలేదు. కొంతమంది ప్రత్యక్షంగా వారి కుటుంబ సభ్యుల పేర్లతో పెట్టుబడులు పెట్టగా, మరికొందరు స్నేహితుల ద్వారా డబ్బు పెట్టించారు. ఒకప్పుడు భవానీపురం ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి, ఇప్పుడు నిఘా విభాగంలో పనిచేస్తున్న ఓ ఇన్‌స్పెక్టర్ రూ.50 లక్షలను తన స్నేహితుడి ద్వారా పెట్టుబడి పెట్టించాడు. అలాగే, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఏలూరు జిల్లాలకు చెందిన రాజకీయ నేతలు.. వారి అనుచరుల ద్వారా పెట్టుబడులు పెట్టించారు. ఆదిత్యతో పాటు అతడి స్నేహితుడినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పత్రికల్లో రావడంతో ఖాతాదారులు కంపెనీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఇప్పటికే మాచవరం పోలీసులు ఆదిత్య, కిరణ్‌పై కేసు నమోదు చేశారు. శుక్రవారం మరో 20 మంది బాధితులు పోలీసుల వద్దకు వచ్చి తమ గోడు చెప్పుకొన్నారు. కాగా, పోలీసులు ఆదిత్యను తీసుకుని అద్విక కార్యాలయానికి వెళ్లారు. లోపల రికార్డులను, పెట్టుబడిదారుల వివరాలను పరిశీలించారు. ఖాతాల వివరాలు తెలుసుకున్నారు. ఆదిత్య వెనుక ఇంకా మరికొంతమంది ఉన్నారని పోలీసులు గుర్తించారు.

డిలీట్ చేసిన నెంబరెవరిది?

పోలీసుల అదుపులో ఉన్న ఆదిత్య తన భార్య సుజాతతో మాట్లాడుకుంటానని ఓ కానిస్టేబుల్‌కు చెప్పాడు. దీంతో ఆ కానిస్టేబుల్ తన సెల్ ఫోన్ ఇచ్చాడు. కొద్దిసేపు మాట్లాడిన తర్వాత డయల్ కాల్స్‌లో ఆ నెంబర్‌ను డిలీట్ చేసి ఫోన్ ఇచ్చాడు. ఇప్పుడు ఆ నెంబరు ఎవరిదన్నది ప్రశ్నగా మారింది. భార్య సుజాతతోనే మాట్లాడాడా, ఇంకెవరితోనైనా సంభాషించాడా అన్నది సస్పెన్స్‌గా ఉంది.



ఏజెంట్లను నచ్చజెబుతున్న ఆదిత్య

‘అద్విక’ పేరుతో మోసం

అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు ఫార్చ్యూన్ హైట్స్ మొదటి అంతస్థులో జరుగుతుండగా, అద్విక మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ అనే మరో సంస్థను గురునానక్ కాలనీలో నిర్వహిస్తున్నారు. వివిధ ప్రైవేట్ బ్యాంకుల్లో మేనేజర్ల హోదాల్లో పనిచేసిన కొంతమంది కలిసి ఈ సొసైటీని గత నవంబరులో ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని ఆదిత్య తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తం 14 మంది ఒక్కొక్కరు రూ.5 లక్షల చొప్పున పెట్టుబడి పెట్టి ఈ సొసైటీ నడుపుతున్నారు. దీనికి ఉన్న అద్విక పేరు తన ట్రేడింగ్ కంపెనీ పేరుతో కలవడంతో మొత్తం ఈ సొసైటీ తనదని ఆదిత్య చెప్పుకొన్నాడు. ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారందరికీ ఇదే చెప్పాడు. అద్విక మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రారంభించాక బ్యాంకింగ్ రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించాలని నిర్ణయించుకున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్‌లో పనిచేసిన కిరణ్ అనే వ్యక్తికి సొసైటీలోని సభ్యులు ఈ విషయం చెప్పారు. అప్పుడు కిరణ్ ఆదిత్య భార్య సుజాతను వారికి పరిచయం చేశాడు. కొటక్ మహేంద్ర బ్యాంక్‌లో గోల్డ్ లోన్ విభాగంలో పనిచేసిన అనుభవం ఉండటంతో సుజాతను ఛైర్మన్ చేశారు. ఈ సొసైటీ ప్రారంభోత్సవానికి ట్రేడింగ్ కంపెనీలో సభ్యులుగా ఉన్న వారందరినీ ఆదిత్య పిలిచాడు. అప్పటికే ఈ సొసైటీ తమదేనని బిల్డప్ ఇచ్చాడు. తర్వాత అద్విక మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ తనదేనని ఆదిత్య చెప్పుకొంటున్న విషయం సొసైటీ పాలకవర్గానికి తెలిసింది. దీంతో ఛైర్మన్‌గా ఉన్న సుజాతను పిలిచి అడిగారు. సొసైటీ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఐదారు సార్లు మాత్రమే ఈ కార్యాలయానికి వచ్చిన ఆమె ఏప్రిల్ 10న రాజీనామా చేసింది.

అరెస్టుకు ముందు సమావేశం

పోలీసులు అరెస్టు చేయడానికి ముందు ఆదిత్య ఏజెంట్లతో సమావేశం నిర్వహించాడు. అప్పటికే నష్టాలు ఉన్నాయని తెలిసినా ఏజెంట్లను నమ్మించే ప్రయత్నం ఈ సమావేశంలో చేశాడు. తనను నమ్మితే మొత్తం చెల్లింపులు చేస్తానని భరోసా ఇచ్చాడు. ఈ ప్రయత్నం బెడిసి కొట్టింది. ఇక తాము నమ్మలేమని ఏజెంట్లు మూకుమ్మడిగా చెప్పారు. ఆ సమావేశంలో ఆదిత్య ప్రసంగ వీడియోలు ‘ఆంధ్రజ్యోతి’కి అందాయి.

హవాలా మార్గంలో దుబాయికి..

పెట్టుబడులుగా వసూలు చేసిన నిధులను ఆదిత్య హవాలా మార్గంలో దుబాయికి మళ్లించినట్టు పోలీసులు గుర్తించారు. దుబాయిలో షబానా అనే ట్రేడింగ్ కంపెనీకి ఈ డబ్బు వెళ్లింది. కొద్దిరోజుల కిందట ఆదిత్య తన పుట్టినరోజు వేడుకలను వైజాగ్‌లోని స్టార్ హోటల్‌లో నిర్వహించాడు. దీనికి అక్షరాలా రూ.70 లక్షలు ఖర్చయ్యింది. విజయవాడ నుంచి ఏజెంట్లను, ఉద్యోగులను విమానంలో అక్కడికి తీసుకెళ్లాడు. అంతేకాదు.. ఆదిత్య శృంగారలీలలు కూడా బయటపడుతున్నాయి. ఆదిత్య ల్యాప్‌టాప్‌ను పోలీసులు విశ్లేషించగా, అందమైన అమ్మాయిలు, ఆదిత్య నగ్నంగా ఉన్న వీడియోలను పోలీసులు గుర్తించారు. ఈ అందమైన అమ్మాయిల ఫొటోలను ఆయన ఒక ఫోల్డర్‌లో భద్రపరిచాడు.

హత్యాయత్నం కేసులో ఆరుగురికి జైలు

రూ.17 వేల జరిమానా



నిందితులతో సంతమాగులూరు పోలీస్ సిబ్బంది

అద్దంకి, జూన్ 27(ఆంధ్రజ్యోతి) : హత్యాయత్నం కేసులో ఆరుగురికి ఏడేళ్ల జైలుశిక్ష రూ.17 వేల జరిమానా విధిస్తూ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి శుక్రవారం తీర్పుచెప్పారు. సంతమాగులూరు ఎస్సై మేదరమెట్ల పట్టాభిరామయ్య కథనం మేరకు.., సంతమాగులూరు మండలం కుందుర్తికి చెందిన బొమ్మినేని కృష్ణయ్య, నిందితులకు పాతకక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2020 నవంబరు 11వ తేదీ సాయంత్రం బెండకాయలను కొమ్మాలపాడులో కాటా వేసి బాబాయి వీరాస్వామితో కలిసి బొమ్మినేని కృష్ణయ్య తిరిగి వస్తున్నారు. ఎన్ఎస్‌పీ కాలువ సమీపంలో అదే గ్రామానికి చెందిన జడ వెంకటేశ్వర్లు, జడ వీరాంజనేయులు, జడ వెంకట్రావు, జడ శ్రీనివాసరావు, జడ గోపి లతో పాటు వినుకొండ మండలం నాగులవరానికి చెందిన కొణికి యోగయ్యలు దారి కాచి కత్తులు, గొడ్డళ్ల, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో కృష్ణయ్య, వీరాస్వామిల తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో వారిని 108 వాహనంలో వైద్యశాలకు తరలించారు. అప్పట్లో ఎస్సైగా ఉన్న శివన్నారాయణ కేసు నమోదు చేశారు. అద్దంకి కోర్టులో కేసు విచారణకు రావడంతో సంతమాగులూరు సీఐ వెంకట్రావు, ఎస్సై పట్టాభిరామయ్యల పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుళ్లు వెంకటేష్, కృష్ణలు సాక్షులు నిర్భయంగా సాక్షం చేప్పే విధంగా తర్ఫీదు నిచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వీరనారాయణ కోర్టు లో వాదనలు వినిపించారు. కేసు విచారించిన న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి శుక్రవారం ఆరుగురు దోషులకు 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.17 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

అప్పుడే బాధితులకు న్యాయం : ఎస్పీ

నేరం చేసిన వ్యక్తులకు కోర్టులో శిక్ష పడినప్పుడే బాధితుడికి న్యాయం చేసినట్లు అవుతుందని ఎస్పీ తుషార్ డూడీ అన్నారు. నేరస్థులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను ఎస్పీ తుషార్‌డూడి ప్రత్యేకంగా అభినందించారు.

ఇసుక అక్రమ రవాణాపై అధికారుల దాడులు

ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్



రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

వేటపాలెం(చీరాల), మే 27 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. కొంత కాలంగా మండలానికి చెందిన కొందరు వ్యక్తులు రాత్రింబవళ్లు ఇసుక రవాణా సాగిస్తున్నారు. అయితే రవాణాలో ఎవ్వరికి చెందాల్సిన ముడుపులు వారికి చెల్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఏకకాలంలో రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. అధికారులు ఐదు ట్రాక్టర్లను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే కొందరిపై కేసులు కూడా నమోదైనట్లు సమాచారం. అయితే దాడులు పారదర్శకంగా ఉంటాయా..? లేక తాత్కాలికమేనా...? అని వేచి చూడాల్సి ఉంది. అలాగే ఇప్పటి వరకు జరిగిన అక్రమ రవాణాపై అధికారులు అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.

స్కూళ్ల పనివేళల్లో సమావేశాలు వద్దు

● పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్

ఒంగోలు(విద్య), జూన్27(ఆంధ్రజ్యోతి): పాఠశాలల పనివేళల్లో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఎటువంటి సమావేశాలు నిర్వహించవద్దని ప్రభుత్వం ఆదేశించింది. పాఠశాల ప్రారంభ సమయం ఉదయం 9నుంచి ముగింపు సమయం సాయంత్రం 4గంటల వరకు సమావేశాలు జరపకూడదని, ఈ మేరకు ఆర్జేడీలు, డీఈవోలు, ఉప విద్యాధికారులు, ఎంఈవోలను ఆదేశిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. స్కూళ్లలో తరగతులు నిర్వహించే సమయంలో సమావేశాలు నిర్వహిస్తే బోధనకు ఆటంకం కలుగుతుందని, విద్యార్థుల విద్యాభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. స్కూళ్ల పని వేళల అనంతరం మాత్రమే సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని డైరెక్టర్ హెచ్చరించారు.

దేవాలయాలకు వెళ్లాలంటే భయం భయం

శిథిలావస్థకు చేరుతున్న కొణిదెన ప్రసిద్ధ గుళ్లు

ముక్తేశ్వరంలో పురాతన కాలంనాటివి జీర్ణావస్థకు

పడిపోతున్న గోడలు

ప్రతిపాదనల తయారీలో జాప్యం చేస్తున్న అధికారులు

చోళరాజుల కాలం నాటి దేవాలయాలు

కనుమరుగయ్యే ప్రమాదం

పట్టించుకొని దేవదాయ, పురావస్తుశాఖలు


మాన్యాలున్నా అభివృద్ధి లేదని భక్తులు ఆందోళన



శిథిలావస్థకు చేరిన కొణిదెన వేణుగోపాల స్వామి దేవాలయం

బల్లికురవ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు ప్రసిద్ధ పురాతన దేవాలయాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతున్నాయి. సామాన్యశకం 11వ శతాబ్ధపు నాటి పురాతన దేవాలయాలకు నేడు ఆలనా పాలనా కరువైంది. కొంతకాలానికి ఆనవాళ్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని భక్తులు వాపోతున్నారు. ఎంతో విలువైన భూములు ఉన్న దేవాలయాల గురించి మాత్రం దేవాదాయశాఖ, పురావస్తు శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.

బల్లికురవ మండలం అంటే గుర్తుకు వచ్చేది చోళరాజులు పరిపాలించిన కొణిదెన గ్రామం ఇక్కడ అప్పట్లో రాజులు 101 బావి కోటిఒక్క శాసనాలను ఇక్కడ ప్రతిష్ఠించారు. అప్పట్లోనే గ్రామంలో రాజులు వేణుగోపాలస్వామి, చెన్నకేశవస్వామి దేవాలయాలను నిర్మించారు. వందల సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రెండు దేవాలయాలు ఇప్పుడు శిథిలావస్థకు చేరాయి. అలానే ఈ గ్రామంలో ఎన్నో శాసనాలు కూడా ఉన్నాయి. పలు మార్లు పురవస్తుశాఖ అధికారులు కూడా ఈ గ్రామాన్ని సందర్శించి ప్రసిద్ధ దేవాల యాలను అభివృద్ధి చేస్తామని గ్రామస్థులకు చెప్పారు. అయినప్పటికి ఇంతవరకు ఈ దేవాలయాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. దీంతో దేవాలయాల గోడలు పడిపోతున్నాయి. దేవాలయంలో ప్రశాంతంగా కుర్చోని పూజలు చేయాల్సిన భక్తులు భయాందోళన చెందుతున్నారు. దేవాదాయశాఖ, పురావస్తు శాఖ అధికార్లు ఒకరిపై ఒకరు అభివృద్ధి పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం పడిపోయిన చెన్నకేశవస్వామి దేవాలయ గోడ నిర్మాణానికి ఇంతవరకు ప్రతిపాదనలు కూడా పంపలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల గ్రామ ప్రజలు ఇదే గ్రామంలో చోళరాజుల కాలంనాటి బ్రహ్మగుండాన్ని విరాళాలతో అభివృద్ధి చేపట్టారు. దేవాలయాలను నిర్మాణం చేయాలంటే నిధులు పెద్దఎత్తున కావాలని ప్రభుత్వం వెంటనే స్పందించి పురాతన దేవాలయాలను అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుతున్నారు. ముక్తేశ్వరం గ్రామంలో వందల సంవత్సరాల నుంచి కొండపై భాగంలో ఉన్న ముక్తిలింగేశ్వర స్వామి దేవాలయం జీర్ణావస్థకు చేరింది. ఈ దేవాలయానికి వెళ్లే మెట్లమార్గం కూడా చెట్లతో అల్లుకొని ఉందని ఈ దేవాలయం అభివృద్ధి పరిచి పురాతన దేవాలయాలను కాపాడాలని భక్తులు కోరుతున్నారు. దేవాలయాలకు గతంలో వందల ఎకరాల భూములు ఉన్నాయని ఇప్పుడు ఆ భూములు కొన్ని ఆక్రమణలో ఉన్నాయని తక్షణమే ప్రభుత్వం రికార్డులలో ఉన్న ప్రకారం ఆ భూములను వెలికితీసి దేవాలయాలను అభివృద్ధి పరచాలని భక్తులు కోరుతున్నారు.



రెండేళ్ల క్రితం పడిపోయిన చెన్నకేశవస్వామి దేవాలయం గోడలు

మద్యం లావాదేవీలు కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ

● ఈఎస్ ఆయేషాబేగం

ఒంగోలు క్రైం, జూన్27(ఆంధ్రజ్యోతి): మద్యం లావాదేవీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ పర్యవేక్షణ చేస్తున్నారని ఈఎస్ ఆయేషా బేగం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందుకోసం మద్యం దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 188 మద్యం దుకాణాలు ఉండగా ఇప్పటికి 122 దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మరో వారం రోజుల్లో మిగిలిన అన్ని దుకాణాల వద్ద ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సీసీ కెమెరాలను అన్ని హెడ్‌క్వార్టర్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేస్తున్నామని, దీంతో ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా పర్యవేక్షించే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మద్యం విక్రయాలలో సమయపాలన కోసం పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. కానిస్టేబుల్‌కు రూట్‌లు ఏర్పాటు చేసి ఒక్కో కానిస్టేబుల్ 2 నుంచి 5 మద్యం దుకాణాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. వారు మద్యం దుకాణాలు రాత్రి 10 గంటలకు మూసివేయించి ఐ యాప్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా మద్యం దుకాణాల వద్ద విధివిధానాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నామని, నిబంధనలు అతిక్రమిస్తే 14005 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ఇక బార్ అండ్ రెస్టారెంట్లు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు, మద్యం దుకాణాలు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలని, ఎమ్మార్పీ ఉల్లంఘనకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఈఎస్ హెచ్చరించారు.

ఉపాధికి ఊరట.!

(5వ పేజీ తరువాయి)

రూ.15.79 కోట్లకు రూ.4.73 కోట్లు బిల్లులు చెల్లించనున్నారు. ఈ మేరకు జిల్లాల వారీగా బిల్లులను అప్‌లోడ్ చేశారు. ఈ పనులతో పాటు పాడి రైతులు నిర్మించుకున్న గోకులాలకు కూడా బిల్లులు చెల్లించలేదు. గోకులాల షెడ్‌లకు సబంధించి పల్నాడు జిల్లాలో రూ. 6.03 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.6.23 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.1.26 కోట్లు చెల్లించేందుకు ఏర్పాట్లు జరగుతున్నాయి.

2018కు ముందు బకాయిలు కూడా..

గత టీడీపీ ప్రభుత్వం హయాంలో 2014 నుంచి 2018 లోపు ఉపాధి పథకం కింద చేసిన పనులకు సంబంధించి బిల్లుల బకాయిలు చెలించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో సదరు బిల్లులను విత్‌హెల్డ్‌లో ఉంచారు. ఈ బిల్లులను తిరిగి అమోదించారు. మూడు జిల్లాల్లో రూ.70 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఏడేళ్లుగా పేరుకుపోయిన బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో సదరు పనులు నిర్వహించిన వారికి ఊరట లభించనుంది. బిల్లుల అప్‌లోడ్ చేశామని రానున్న వారంలో బిల్లుల చెల్లింపులు జరిగే అవకాశం ఉందని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు.

బదిలీలు.. ప్రహసనం

(5వ పేజీ తరువాయి)

దాదాపు 2,200 వరకు మిగులు సిబ్బంది ఉన్నట్లు లెక్కతేల్చారు. వీరిని నూతన మార్గదర్శకాల ప్రకారం కొత్తగా కొలువుదీరే సచివాలయాలతో పాటు జనాభా ప్రామాణికంగా సర్దుబాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. మిగులు సిబ్బందిలో అధిక శాతం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఉండగా బాపట్ల జిల్లాలో వీరి సంఖ్య చాలా స్వల్పంగా ఉంది. బదిలీల్లో భాగంగా వీరిని ఎలా సర్దుబాటు చేయాలనే దానిపై ప్రభుత్వానికే స్పష్టత లేకపోవడం గమనార్హం. నూతన జిల్లాలో సచివాలయ సిబ్బంది వివిధ శాఖల్లో డిప్యుటేషన్‌పై రెండేళ్ల నుంచి పనిచేస్తున్నారు. వీరి విషయంలోనూ గందరగోళమే. ఇలాంటి వారి సంఖ్య మూడు జిల్లాల పరిధిలో దాదాపు 450 వరకు ఉన్నట్లు సమాచారం. బాపట్ల, పల్నాడు జిల్లాల్లోనే దాదాపు కనీసం 900 మంది వరకు సిబ్బంది కొరత ఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ పరిస్థితుల్లో సచివాలయాల్లో మిగులు ఉన్న సిబ్బందిని ఆయా ఖాళీల్లో భర్తీ చేసే విధంగా ప్రణాళికలు రచించింది. ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటైన విజన్ కమిటీల్లో కూడా సచివాలయ సిబ్బందినే ఐదుగురిని కేటాయించిన సంగతి తెలిసిందే. ఇన్ని బాలారిష్టాల మధ్యనే బదిలీల తంతు జరుగుతుండడం విస్మయపరిచేదిలా ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మేం ఏ విభాగం కిందకి వస్తాం..

సచివాలయ మహిళా పోలీసుల పరిస్థితి అయితే ఘోరంగా ఉంది. మూడు జిల్లాల పరిధిలో ఉన్న దాదాపు 1,700 మంది మహిళా పోలీసులను ఐసీడీఎస్ గొడుకు కిందకు తేవాలనే ప్రతిపాదనను ఇటీవల ప్రభుత్వం తెచ్చింది. తర్వాత దానిని అటకెక్కించింది. పోలీసు విభాగం కిందనే ఉంచాలనేది ఇంకో నిర్ణయం. ఇదీ ఆచరణ దాల్చలేదు. ఇప్పుడు బదిలీల్లో వీరికి ఇచ్చే ఆప్షన్లు మొదలుకుని విభాగం వరకు అంతటా గందరగోళమే.

పల్లెసిగలో ప్రగతిసిరి!

● నేడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి స్వామి



గార్లపేటలో రూ.50లక్షలతో ఏర్పాటు చేసిన సీసీరోడ్డు

మద్దిపాడు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పల్లెసీమల్లో ప్రగతి పనులు జోరందుకున్నాయి. ముఖ్యంగా ఉపాధిహామీ నిధులతో గ్రామాల్లో వేసిన సిమెంట్‌రోడ్లు పల్లెలకు సరికొత్తశోభను సంత రించుకుంటున్నాయి. 3.25 కిలోమీటర్ల ద్వారా రూ.2.8కోట్లతో సిమెంట్‌రోడ్డు నిర్మాణాలు ఇ ప్పటికే పూర్తి అయ్యాయి. మండలంలోని అ య్యపురాజుపాలెంలో 40, రామాయపాలెంలో 30, రావెళ్ళవారిపాలెం 30, తంగెళ్ళ 30, దర్శ వరం 30, మద్దిపాడులో 50, గుండ్లసముద్రం లో 20, కెల్లంపల్లి 20, గార్లపేట రూ.50 లక్షల తో రహదారి నిర్మాణ పనులు పూర్తి అయ్యా యి. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి ఊసే కనిపించలేదు. అంతర్గత రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో వాటి పరిస్థితి అధ్వానంగా తయారైంది. కొద్దిపాటి వర్షానికే రహదారులు చిత్తడిగా మారి గ్రామీ ణులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యం లో రాష్ట్ర మంత్రి స్వామి గ్రామీణ రహదారు లపై దృష్టికి సారించారు. ఉపాధిహామీ పథ కం ద్వారా నిధులు మంజూరు కావడంతో పృ దులగిరిపై 200 మీటర్ల సిమెంట్‌రోడ్డు నిర్మా ణం పూర్తి చేశారు. దీంతో లక్ష్మీనర సింహస్వామి దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయి. రహదా రి 30 మీటర్ల వెడల్పుతో సువిశాలంగా ఏర్పా టు చేయడంతో వాహనాల పార్కింగ్ సమస్య తీరింది. అంతే కాకుండా గోశాల సమీపంలో కల్వర్టు నిర్మించడంతో వరదనీరు సెలయేరు ద్వారా కొండ కిందకు చేరుకుంటుంది. మరో రూ.30 లక్షలతో పృదులగిరిపైన సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి మంత్రిస్వామి ప్రతిపాదనలు సి ద్ధం చేయించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.8.50కోట్లతో మద్దిపాడు నుంచి పొదిలి మండలం జాప్లాపురం యానాదికాలనీ వరకు 10.5 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయి. సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ రహదారి పనులను ఆగమేఘాలపై ప్రారం భించారు. అయితే అటవీ అనుమతులు రాక పోవడంతో రహదారి నిర్మాణ పనులకు అవరో ధం ఏర్పడింది. బిల్లులు చెల్లింపులు జరగకపో వడంతో కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం పై జాప్యం వహించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో స్థానిక శాసనసభ్యులు స్వామి రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కించుకోవడంతో అటవి అనుమతుల ను ఇప్పించడంలో ఆయన సఫలీకృతులయ్యా రు. తారురోడ్డు నిర్మాణ పనులు నూతన ప్ర భుత్వ హయాంలో పూర్తి అయ్యాయి. గార్లపే టలో ఎస్సీఏళ్ళుగా ఎస్సీకాలనీ వాసులు సరైన రహదారిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే పక్కారోడ్డు నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. రూ.50లక్షలతో 600 మీటర్లకుపైగా సిమెంట్‌రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. అ ధ్వానంగా ఉన్న కూచిపూడి గార్లపేట అర్ అండ్‌బీ రహదారి అభివృద్ధికి రూ.1.08 కోట్లు నిధులు మంజూరు చేయించారు. మొత్తంమీ ద మండలంలో పలురహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతండటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పృధుల గిరి అభివృద్ధి పనులకు మంత్రిస్వామి ప్రారం భోత్సవం చేయనున్నారు.



రూ.8.50కోట్లతో పూర్తయిన పృథులగిరి తారురోడ్డు,

హైటెక్ అంటే.. హేళన చేశారు

(5వ పేజీ తరువాయి)

అని చెప్పారు. రాష్ట్రంలో గుంటూరు, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు తదితర ప్రాంతాల్లో స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణను యువతకు అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్వాంటం కంప్యూటర్ ద్వారా ఉద్యోగ అవకాశాలు విస్తృతం కానున్నట్లు చెప్పారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ నేర పరిశోధనలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే లక్ష్యంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

సాంకేతికతకు ఆద్యుడు చంద్రబాబు

హైటెక్ సిటీని నిర్మించి ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణులు తయారు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తు తం వాట్సాప్ గవర్నెన్స్‌తో పాటు నాడు మీసేవ, ప్రభుత్వ కార్యాలయా ల్లో డిజిటలైజే షన్, బయోమెట్రిక్ ప్రక్రియలకు శ్రీకారం చుట్టింది చంద్రబాబేనన్నారు. క్వాంటం కంప్యూటర్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం ఆలోచిస్తున్నారని చెప్పారు. సమస్యకు పరిష్కారం చూపటమే లక్ష్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పనిచేస్తుందని దీనిని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ముందంజలో ఏపీ పోలీస్ : డీజీపీ

జాతీయస్థాయిలో మొట్టమొదటి సారి ఏఐ ద్వారా రానున్న రోజుల్లో చట్టాన్ని అమలును చేసేలా హ్యాకథాన్‌ను నిర్వహిస్తున్నట్లు డీజీపీ హరిష్‌కుమార్‌గుప్తా చెప్పారు. రాష్ట్ర పోలీస్ విభాగం మొదటి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో దేశంలో ముందు ఉందన్నారు. గతంలో ఏపీ పోలీస్ రూపొందించిన ఈ-శాప్ ప్లాట్‌ఫామ్ సీసీటీఎన్ఎస్‌గా మారీ జాతీయస్థాయిలో ప్రామాణికంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కృత్రిమ మేధను ప్రధాన పాత్రగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మూడు నెలలు క్రితమే పుట్టిన హ్యాకథాన్ ఆలోచనను 30 మంది సీనియర్ ఐపీఎస్‌లు, 4సైట్ ఏఐ నాలెడ్జ్ భాగస్వామితో కలసి నిర్వహిస్తున్నామన్నారు. సిలికాన్ వ్యాలీ, గ్లోబల్ ఏఐ కమ్యూనిటీ బృందాలు ఈ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, ఐపీఎస్ ఆఫీసర్ దీపికాపాటిల్, ఐజీ ఆపరేషన్ అండ్ టెక్నికల్ సర్వీసెస్ శ్రీకాంత్, ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, ఆర్‌వీఆర్‌జేసీ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవీఇవీ

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చీరాల యువతి సత్తా

జాతీయస్థాయిలో మూడోస్థానంలో నిలిచిన లక్ష్మి



పతకాలతో లక్ష్మి

చీరాల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కర్ణాటక రాష్ట్రం దేవాంగిరిలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున బాపట్ల జిల్లా చీరాల పరిధిలోని పేరాలకు చెందిన ఎస్ లక్ష్మి పాల్గొన్నారు. సత్తా చాటి మూడవ స్థానంలో నిలిచింది. జూనియర్ బాలికల విభాగంలో పాల్గొన్న శ్రీలక్ష్మి 69 కేజీల విభాగం, బెంచ్ ప్రాజ్ 77 కిలోలు, డీడ్ ఫిట్ విభాగంలో పోటీల్లో పాల్గొన్నారు. మొత్తంగా మూడు విభాగాల్లో పాల్గొని 410 కేజీల బరువులు ఎత్తడంతో ఆమె మూడవ స్థానం దక్కించుకున్నారు. అందుకు సంబంధించి పతకాన్ని గురువారం కర్ణాటకలో అందుకుంది. దీంతో జిల్లా పరిధిలోని పలువురు ప్రముఖులు ఆమెను అభినందిస్తున్నారు.

పంటలకు బీమా చేసుకోవాలి

గిద్దలూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సాగు చేసుకునే పంటలకు రైతులు తప్పనిసరిగా బీమా చేసుకోవాలని, తద్వారా నష్టపోయిన సందర్భంలో పరిహారం పొందే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి ఎం.విజయభాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. ఎకరాకు సంబంధించి వరిపంటకు రూ. 860, కంది పంటకు రూ. 430, సజ్జకు రూ.156, మినుములకు రూ. 205, సువ్వులకు రూ.180, పత్తికి రూ.2100, ఎండుమిరపకు ఎకరాకు రూ.4,500 ప్రీమియం చెల్లించి పంటల బీమా పొందవచ్చని పేర్కొన్నారు. వరి మినహా మిగతా పంటలకు జూలై 31వ తేదీలోగా, వరికి ఆగస్టు 15వ తేదీలోగా బీమా చేసుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబరు తీసుకుని మీ సేవా లేదా సీఎస్‌సీ సెంటర్లకు వెళ్లి పంటల బీమా చేసుకోవచ్చని తెలిపారు.

నీరు నిలబడకుండా చూడాలి



రోడ్డు మధ్యలో మురుగును పరిశీలిస్తున్న కమిషనర్

గిద్దలూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రోడ్ల మధ్యలో మురుగు, వర్షపు నీరు నిలబడకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని రాజానగర్‌లో రోడ్డు మధ్యలో మురికినీరు, వర్షం నీరు నిలబడి ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిమెంటు రోడ్లపై కూడా నీరు నిలబడితే ఎలా అని ప్రశ్నించారు. పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువల్లోకి నీరు పోయే విధంగా చిన్నపాటి కాలువలను ఏర్పాటు చేయాలని సూచించారు. మాయాబజారులో కూడా ఆయన వీధులను పరిశీలించారు. పలు వీధుల్లో డ్రైనేజీలను ఆక్రమించుకుని మెట్లు, అరుగులు, ఇతర నిర్మాణాలు ఉండడాన్ని గమనించి వాటిని వెంటనే తొలగించుకోవాలని యజమానులకు సూచించారు. కాలువలపై నిర్మాణాలు చేపడితే వర్షం నీరు కాలువల్లోకి ఎలా పోతుందని ప్రశ్నించారు. ఆయన వెంట సచివాలయ, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

స్కూల్ వాహనాల్లో భద్రతా చర్యలు పాటించాలి



స్కూల్స్ యాజమానులతో మాట్లాడుతున్న సీఐ సుబ్బారావు

మార్కాపురం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు స్కూల్స్ వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని మార్కాపురం సీఐ పి.సుబ్బారావు అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ప్రైవేటు స్కూల్స్ యజమానులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనంలో విధిగా ఎంవీఐ ధ్రువీకరించిన పత్రాలు ఉండాలన్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనాలు తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా అగ్నిమాపక పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు తప్పక వాహనంలో ఉండాలన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లు జరిగితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు సైదుబాబు, డాక్టర్ రాజమోహన్‌రావు, సీహెచ్ అహరోన్, పలు ప్రైవేటు స్కూళ్ల యజమానులు పాల్గొన్నారు.

కందకాల నాణ్యత పరిశీలన



కందకాలను పరిశీలిస్తున్న సెంట్రల్ వాటర్ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి

కంభం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): జలశక్తి అభయలో భాగంగా తురిమెళ్ళ గ్రామంలో 2022-23 సంవత్సరంలో చేసిన చెలియకొండ-2లో కందకాల పని తీరును సెంట్రల్ వాటర్ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి శుక్రవారం తనిఖీ చేశారు. చేసిన పని ఉపయోగంగా ఉన్నదీ, లేనిదీ ఆయన తెలుసుకున్నారు. కొండకు కందకాలు తీయడం వలన కొండ కింద పొలాలకు కోత పడకుండా, భూగర్భజలాలు పెరుగుతాయని రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీడీ భాస్కర్‌రావు, ఒంగోలు డీఆర్‌పీ ఇజ్రాయిల్, ఉపాధి హామీ కంభం ఏపీవో జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

'మార్కాపురం' అభివృద్ధికి నిధులివ్వాలి

ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే కందుల



లేఖను అందజేస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. అమరావతిలోని సచివాలయంలో శుక్రవారం రాత్రి సీఎంకు నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా పట్టణం నుంచి రైల్వేస్టేషన్ వరకు చెరువుకట్టపై రహదారిని అభివృద్ధి పరచాలని కోరారు. అంతేకాక మార్కాపురం నుంచి తర్లుపాడుకు డబుల్ రోడ్డు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇందిరమ్మ కాలనీల్లో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. త్రిపురాంతకం మండలం దూపాడు నుంచి కుడి కాలువ ద్వారా పట్టణానికి తాగునీటి అవసరాలు తీర్చే పైప్‌లైన్ అభివృద్ధి పనులకు కూడా తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చారు.

అవీ..ఇవీ..

నిరుద్యోగ యువతకు ఉచితంగా డేటా ఇంజనీర్ కోర్సు

చినగంజాం, జూన్ 27(ఆంధ్రజ్యోతి) : సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉచిత డేటా ఇంజనీర్ కోర్సు అందిస్తున్నట్లు సంస్థ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత డేటా ఇంజనీర్ కోర్సుకు 2022-2025 విద్యా సంవత్సరంలో బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ పూర్తి చేసిన పట్టభద్రులు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బేసిక్ అండ్ అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్‌క్యూఎల్, బీఐ టూల్స్‌తో పాటు సాఫ్ట్‌స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయన్నారు. కోర్సు పూర్తి అయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత పూర్తి వివరాలకు 9052372023, 9849251213 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఏడీఏగా ఎఫ్రాయిం బాధ్యతలు


ఎఫ్రాయంను అభినందిస్తున్న ఏడీఏ

అద్దంకిటౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏ ఎఫ్రాయం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలులో ఏడీఏగా పనిచేస్తున్న ఆయన బదిలీపై అద్దంకి ఏడీఏగా వచ్చారు. అద్దంకిలో పనిచేస్తున్న కె.ధన్‌రాజ్ బాపట్ల ఏడీఏగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎఫ్రాయింకు అద్దంకి, కొరిశపాడు మండలాల వ్యవసాయశాఖ అధికారులు కొర్రపాటి వెంకటకృష్ణ, ఎస్.రామమోహన్‌రెడ్డి, ఏఈవో కోటేశ్వరరావు, ల్యాబ్ ఏఈవోలు రిబకా, హరిత, జూనియర్ అసిస్టెంట్ సాంబశివరావు, కాలేష వలి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మోటారు వైర్ల చోరీ

బల్లికురవ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : బల్లికురవ గ్రామ పరిధిలో గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు వ్యవసాయ మోటార్ వైర్లను చోరీ చేశారు. శుక్రవారం ఉదయం రైతులు పంట పొలాలకు వెళ్లి మోటార్లు ఆన్ చేయగా వైర్లు కట్ చేసి ఉండటం చూసిన రైతులు కేబుల్ వైర్లు లేవని గుర్తించి లబోదిబో మన్నారు. సుమారు పది మంది రైతులకు చెందిన కేబుల్ వైర్లు చోరీ అయినట్లు రైతులు తెలిపారు. చోరీ అయిన వైర్ల విలువ రూ.20 వేల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు అద్దంకిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

అద్దంకి,జూన్27(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో కొత్తగా విద్యుత్ టవర్ లైన్ ల నిర్మాణం పనులు జరుగుతున్నందున శనివారం సంజీవనగర్, వియన్‌యస్ థియేటర్, ఆర్టీసీ బస్టాండ్, రామాటాకీస్ రోడ్డు, పాత బస్టాండ్‌సెంటర్, ఎస్‌బిఐ బ్యాంక్, పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్, కన్యకాపరమేశ్వరి దేవాలయం,అత్తులూరివారి బజార్,బంగ్లా రోడ్డు, సత్యనారాయణ కళామందిర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

రైతులను ఆదుకునేందుకే బర్లీ కొనుగోలు కేంద్రాలు

ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎం.కొండయ్య

చీరాల/పర్చూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కంపెనీలు కొనుగోలు చేయక, సరైన ధరలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నల్లబర్లీ రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి శ్రీకారం చుట్టిందని, ఇది చారిత్రాత్మక అంశమని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎంకొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం వారు చీరాల, పర్చూరు పొగాకు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు మండెలను పరిశీలించారు. రైతులతో కొంతసేపు ముచ్చటించి కొనుగోలు విషయంలో ఏమైన సమస్యలు ఉన్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. పొగాకు కొనుగోళ్ల పాదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఏలూరి వెల్లడించారు. చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తుందనిరైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేద న్నారు. ప్రభుత్వ సూచనలను తప్పక అనుసరించాలని ఏలూరి కోరారు. ప్రతి రైతు తప్పనిసరిగా సీఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. తేమశాతం 19 కన్నా మించకూడదన్నారు. కొనుగోళ్ల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు.


ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న కారంచేడు వైస్ ఎంపీపీ

పొగాకు రైతులను ఆదుకుంటాం

పొగాకు రైతులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం కృషి చేస్తోందని అధైర్య పడవద్దని చీరాల, ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. అలాగే కొనుగోలుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రైతుల కోసం అవసరమైతే మరోకేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కొంత ఆలస్యమైనా ప్రభుత్వం కచ్చి తంగా రైతులను ఆదుకునేందుకు స్పష్టమైన ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

పర్చూరు / కారంచేడు : బర్లీ పొగాకు కొనుగోలుపై కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు ఆసక్తికర కామెంట్స్ చేశారు. బర్లీ పొగాకు రైతుల పాలిట దేవుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అని కొనియాడారు. ప్రభుత్వం నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడం చారిత్రాత్మకమన్నారు. చీరాలలో పొగాకు విక్రయించేందుకు వచ్చిన వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని అనుకోలేదన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొంటాం రైతులు తొందరపడి తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని ఏలూరి చెప్పారన్నారు. బర్లీ పొగాకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించడం హర్షించతగ్గ విషయం అన్నారు. ఏలూరికి ప్రభుత్వానికి చేతులెత్తి నమస్కరించాలని ఒకింత భావో ద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 90 శాతం రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.


పొగాకు కొనుగోలును పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు ఏలూరి, కొండయ్యలు

ఓటర్లకు ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలు

బల్లికురవ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ఓటర్లకు ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అద్దంకి నియోజకవర్గ ఎన్నికల అధికారి విజయజ్యోతికుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు, కొప్పెరపాడు, వైదన, చవిటి మాదిగపల్లె, ముక్తేశ్వరం, సూరేపల్లి, బల్లికురవ, గుంటుపల్లి, కూకట్లపల్లి రామాంజనేయపురం గ్రామాల లోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 12 వందలపైన ఉన్న ఓటర్లు ఉంటే రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. అలానే పోలింగ్ కేంద్రాలు మరమ్మతులకు గురి అయి ఉంటే నివేదిక తయారు చేసి ఉన్నతాధికార్లకు పంపుతామన్నారు. అలానే రెండు కిలోమీటర్ల దూరం ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్ని కేంద్రాలపై నివేదికను తయారు చేసి పంపుతామన్నారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ రవినాయక్, ఆర్ఐ పోతురాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జ్యోతికుమారి

కలెక్టర్‌ను కలిసిన యానాది కాలనీ వాసులు

వేటపాలెం(చీరాల), మే 27 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ యానాది కాలనీ వాసులు శుక్రవారం కలెక్టర్ వెంకటమురళీని కలిశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జీవన విధానాలకు అడ్డంకులు తొలగించాలని చెప్పుకున్నారు. పక్కా గృహాలు లేక, నివేశన స్థలాలు లేక నానా యాతన పడుతున్నట్లు వివరించారు. అంతే కాకుండా గ్రామం పరిధిలోని నీటికుంటల్లో చేపల వేట చేసుకునేందుకు ఆటంకాలు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ జీవన విధానంలో సమస్యలు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. అలాగే నివేశన స్థలాలు, గృహాల మంజూరు ప్రక్రియను పరిశీలన చేసి పరిష్కరిస్తామని చెప్పారు.


కలెక్టర్‌ను కలిసిన వేటపాలెం యానాదులు

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ


కంప్యూటర్ అందచేస్తున్న వీరనారాయణ


పంగులూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అజిత్ ట్రస్ట్ చైర్మన్ వడ్లవల్లి వీరనారాయణ కంప్యూటర్‌తో పాటు ఆరు కుర్చీలు బహూకరించారు. కొండమూరులోని ప్రాథమికోన్నత పాఠశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన ఉన్నత పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అజిత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరనారాయణ శుక్రవారం కంప్యూటర్‌తో పాటు కుర్చీలను హెచ్ఎం వాసుబాబుకు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటికి కొళాయిల ఏర్పాటే ప్రభుత్వ ధ్యేయం


చక్రాయపాలెంలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభిస్తున్న గ్రామస్థులు

అద్దంకి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని గోవాడలో జలజీవన్‌మిషన్ పనులను డీఈ శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. చక్రాయపాలెం, కుంకుపాడులలో స్థానిక నేతలు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఏఈ రామాంజనేయులు, కుంకుపాడు సర్పంచ్ గాలం శ్రీనివాసరావు, టీడీపీ నేతలు పుట్టా సాంబశివరావు, నరిశెట్టి వీరరాఘవులు, తమ్మిశెట్టి స్వాములు, రాయుడు నరేంద్రబాబు, గోగులమూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా జీవీ.చౌదరి బాధ్యతలు స్వీకరణ



పర్చూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా జీవీ.చౌదరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై పర్చూరు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన మాల్యాద్రిని బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఇంకొల్లు, జూన్ 27, (ఆంధ్రజ్యోతి) మండలంలోని దుద్దుకూరు ఆచార్య రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. పరిమి రామ కృష్ణ, కె.శ్రీలక్ష్మీ, బి.భాస్కర రావు, ఎం.సురేష్‌బాబు, టి.రత్నకుమారి బదిలీ కాగా శుక్రవారం పాఠశాలలో దుద్దుకూరు గ్రామవికాస్ తరపున ప్రవాసాంధ్రుడు రాయిణీ సుబ్బరామయ్య, చెన్నుపాటి జనార్ధనరావు, పాఠశాల సిబ్బంది ఘనంగా శాలువాతో సత్కరించారు. వారిస్థానంలో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కరరావు, శ్రీనివాసాచార్యులు, యు.చెంచయ్య, శంకరరావు, బాలసుబ్రమణ్యం, చినబాబు, వెంకట్రావు, విజయకుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు పారదర్శకంగా చేరాలి

• ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య


ట్యాబ్‌లు అందుకున్న ఆర్పీలతో ఎమ్మెల్యే కొండయ్య, మెప్మా ప్రతినిధులు

చీరాల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని ప్రతివీధిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా చేరాలని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెప్మా విభాగంలోని 56 మంది ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే మరో 15 మందికి డీజీలక్ష్మీ కార్యక్రమంలో భాగంగా బయోమెట్రిక్ మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతిఇంటికి చేరాలంటే అందుకు అనుగుణంగా వారి సమాచారం విధిగా ఆయాశాఖకు చేరడంతో పాటు, లబ్ధిపొందే అంశాలపై అవగాహన ఉండాలన్నారు. అలాగే సిబ్బంది కూడా ప్రజల పట్ల పారదర్శకంగా ఉండాలన్నారు. ఈక్రమంలోనే ఆర్పీలకు ట్యాబ్‌లు, డీజీ లక్ష్మీలకు మిషన్‌లు అందించినట్లు తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ మాదిరిగా డీజీలక్ష్మీలు సేవలు అందిస్తారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్, మెప్మా మేనేజర్ చినకొండయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నేడు మండల పూజ

అద్దంకి, జూన్27(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించి శనివారానికి 41 రోజులు పూర్తవుతున్నందున మండల పూజ నిర్వహిస్తున్నట్లు ఈవో, అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు. దాతలు హాజరుకావాలన్నారు.

పీర్ల చావిడి భవనాన్ని అభివృద్ధి పరిచిన దాతలు


అభివృద్ధి చేసిన పీర్లచావిడి

బల్లికురవ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో ముస్లీంలకు చెందిన పీర్ల చావిడి భవనాన్ని అదే గ్రామానికి చెందిన దాతలు అదామ్ సాహెబ్ కుమారులు షేక్ సైదా, సుభానిలు రూ. 1.6 లక్షలతో అభివృద్ధి పరిచారు. కొంతకాలంగా మరమ్మతు లతో ఉన్న పీర్ల చావిడి భవనాన్ని దాతలు తమ సొంత నిధులతో అభివృద్ధి పరిచి శుక్రవారం ప్రారంభించారు. వచ్చే నెల 6న మెహర్రం పండగ పర్వదినం రోజున ఆధునికీకరణ చేసిన పీర్ల చావిడి నుంచి జెండాల ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని ముస్లిం పెద్దలు తెలిపారు. పీర్ల చావిడిని అభివృద్ధికి సహకరించిన దాతలను ముస్లీం కాలనీ వాసులు అభినందించారు.

టీబీ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

చీరాల, మే 27 (ఆంధ్రజ్యోతి) : టీబీ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆరోగ్యవతమైన సమాజాన్ని స్థాపించాలని వైద్యాధికారి డా.శిరీష, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ అన్నారు. టీబీ ముక్తిభారత్ అభియాన్ 100 రోజులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మరియమ్మపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబంలో దీర్ఘకాలికంగా ఆరోగ్య సమస్యలున్నవారు, కుటుంబ సభ్యులు కచ్చితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే ముందు నుండే ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బేబమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై అవగాహన కల్పించండి: ఎంపీడీవో


సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో స్వరూపారాణి

పంగులూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో కె.స్వరూపారాణి అన్నారు. పంగులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎనర్జీ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సూర్యఘర్ పథకం ఆవశ్యకత, లక్ష్యసాధనపై సూచనలిచ్చారు. ఆగష్టు 15వ తేదీ నాటికి మండలంలో 1500 సూర్యఘర్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా ఎనర్జీ అసిస్టెంట్లు, ఎస్.హెచ్.గ్రూపు సభ్యులు, కార్య దర్శులు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ సుమంత్, కార్యదర్శులు, ఎనర్జీ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

మాచవరం పాఠశాల తనిఖీ

నాగులుప్పలపాడు, జూన్27 (ఆంధ్రజ్యోతి): మాచవరం జడ్పీ హైస్కూలు పాఠశాలను సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర రా ష్ట్ర పరిశీలకుడు పి. రమేష్ శుక్రవారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఈ ఏడాది అందించిన విద్యా కిట్లు సక్రమంగా అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు.